





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

PEN POWER TELUGU DAILY

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 335 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 9 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :335 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 9 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే... మీపై మేం దాడి చేస్తాం

## ఈసీకి రాహుల్ గాంధీ వార్నింగ్



- ఈసీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ఫైర్
- 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరిక
- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడ్డాయని ఆరోపణ
- ఒక్క బెంగళూరులోనే 1.25 లక్షల ఓట్లను దొంగిలించారని సంచలన వ్యాఖ్యలు
- ఐదు పద్ధతుల్లో ఓట్ల ఫ్రాడ్ జరిగిందని వివరించిన రాహుల్ గాంధీ
- దేశవ్యాప్త ఓటర్ల జాబితా, వీడియోలు విడుదల చేయాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:భారత రాజ్యాంగం ప్రసాదించిన 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే, ఎన్నికల కమిషన్ (ఈసీ)పై తాము కూడా దాడి చేస్తామని, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇది కేవలం తన గొంతు కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి అఫిడవిట్ కోరారని, కానీ తాను ఇప్పటికే

వివరాలు 2లో..

## మాట నిలబెట్టుకున్న మంత్రి - పేదలకు గూడు కట్టిస్తున్న వాసంశెట్టి సుభాష్

### సేవా పథంలో ముందుంటూ - ఉపాధి హామీ

### పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మంత్రి





కాజులూరు,ఆగస్టు 8 పెన్ పవర్: ప్రజల కోసం పని చేయాలనే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణాలను మరోసారి నిరూపించుకున్నారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. "ఇల్లు కావాలి" అని వేడుకున్న ఓ పేద కుటుంబానికి తన మాట నిలబెట్టుకుని గృహనిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భం

వివరాలు 2లో..

### వైసీపీకి పులివెందులలో

## ఓటమి భయం పట్టుకుంది

- వైసీపీ నేతలపై మంత్రి సవిత ఫైర్
- డైవర్షన్ పాలిటిక్స్ తో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శ
- వైసీపీ దాడుల వల్లే సునీత పులివెందులకు రాలేకపోతున్నారని వ్యాఖ్య
- దాడులు చేసి ఆ నిందను టీడీపీపై మోపుతున్నారని ఆరోపణ
- సూపర్ సిక్స్ పథకాలతో పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని ధీమా



పెన్ పవర్ డెస్క్:పులివెందులలో వైసీపీ నాయకులు ఓటమి భయంతో డైవర్షన్ రాజకీయాలకు తెరలేపా రని రాష్ట్ర మంత్రి సవిత తీవ్రస్థాయిలో ఆరోపించారు. జడ్పీటీసీ ఎన్నికల్లో ఓడిపోతామనే ఆందోళనతోనే వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా

వివరాలు 2లో..

## కూటమి నేతలంతా కలిసి పులివెందులను గెలుచుకురండి

- ఏపీ రాజకీయాలను హీటెక్కిస్తున్న పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక
- 40 మంది కూటమి నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- జగన్ చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామన్న చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు అధికారంలోని కూటమి పార్టీలు, అటు వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య మారెడ్డి లతారెడ్డి, వైసీపీ అభ్యర్థిగా తుమ్మల హేమంత్ రెడ్డి ఎన్నికల బరిలోకి దిగారు. ఇరు పక్షాలకు చెందిన కీలక నేతలు పులివెందులలో మకాం వేసి హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలకు కీలక సూచన చేశారు. కూటమి నేతలంతా కలిసి ఒక సంకల్పంతో పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని చెప్పారు. పులివెందుల అభివృద్ధిపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి కూటమికి చెందిన 40 మంది నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు నేతలకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. గత టీడీపీ హయాంలోనే పులివెందులకు కృష్ణా జలాలు అందించి పంటలను కాపాడామని చంద్రబాబు తెలిపారు. ఇప్పుడు పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని... జగన్ కూడా చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

### పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్...


## భారత్ కు రావాలని ఆహ్వానం



- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ
- అమెరికా ఆంక్షల నేపథ్యంలో చర్చలకు ప్రాధాన్యం
- ఉక్రెయిన్ సంక్షోభంపై చర్చించిన ఇరువురు నేతలు
- శాంతియుత చర్చలే పరిష్కారమని భారత్ స్పష్టీకరణ
- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై దృష్టి
- వార్షిక సదస్సుకు పుతిన్‌కు మోదీ ఆహ్వానం

వివరాలు 2లో..

## న్యాయం కోసం ఇంకెన్నాళ్లు పోరాడాలి..? సునీత ఆవేదన...




- శిక్ష నాకా లేక నిందితులకా అనేది అర్థం కావడంలేదన్న సునీత
- సీబీఐ విచారణపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశానని వెల్లడి
- హింసలేని పులివెందుల కోసం పోరాడుతున్నానని ఉద్ఘాటన

వివరాలు 2లో..

## మైక్రోసాఫ్ట్‌ను ఓపెన్‌ఏఐ మింగేస్తుంది...

### సత్య నాదెళ్లకు మస్క్ హెచ్చరిక

- అందరికీ ఉచితంగా అందుబాటులోకి వచ్చిన జీపీటీ-5
- మైక్రోసాఫ్ట్‌ను ఓపెన్‌ఏఐ మింగేస్తుందంటూ ఎలాన్ మస్క్ వ్యాఖ్య
- మస్క్ హెచ్చరికకు దీటుగా స్పందించిన సత్య నాదెళ్ల
- ఇది పీహెచ్‌డీ స్థాయి నిపుణుడి లాంటిదని చెప్పిన ఓపెన్‌ఏఐ సీఈఓ
- తమ ఉత్పత్తుల్లో జీపీటీ-5ను అనుసంధానించిన మైక్రోసాఫ్ట్



పెన్ పవర్ డెస్క్:ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రపంచంలో మరో పెను సంచలనం నమోదైంది. టెక్ దిగ్గజం ఓపెన్‌ఏఐ తన సరికొత్త, అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడల్ 'జీపీటీ-5'ను గురువారం ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసింది.

వివరాలు 2లో..

## పులివెందులలో టీడీపీ గెలిచే పరిస్థితి ఉంటే ఈ దాడులు ఎందుకు?

- టీడీపీ గెలుపుకోసం పోలీసు, రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తోందన్న లేళ్ల
- ఈ ఉప ఎన్నికతో రాష్ట్ర రాజకీయాలు తారుమారు అవుతాయా అని ప్రశ్న
- ఎన్నికలు వచ్చినప్పుడే సునీత బయటకు వస్తారని విమర్శ

వివరాలు 2లో..




### వైఎస్సార్ విగ్రహాన్ని దొంగల్లా తొలగించారు..

## చెయ్యి విరిగిపోయింది



- నందిగామలో వైఎస్ విగ్రహం తొలగింపు
- ట్రాఫిక్ కు అడ్డంగా ఉందని తొలగించిన మున్సిపల్ అధికారులు
- వైసీపీ అధికారంలోకి వస్తే మళ్లీ అక్కడే ఏర్పాటు చేస్తామన్న అవినాశ్

పెన్ పవర్ డెస్క్:ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఉద్రిక్త వాతావరణం నెలకొం ది. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తొలగించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొ న్నాయి. ట్రాఫిక్ కు అడ్డుగా ఉందని స్థానిక గాంధీ సెంటర్ లో ఉన్న వైఎస్సార్ విగ్రహాన్ని నిన్న అర్ధరాత్రి

వివరాలు 2లో..

## ఈ నెల 13న అల్పపీడనం... ఏపీకి భారీ వర్ష సూచన

- ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన
- శనివారం ఆరు జిల్లాల్లో పిడుగులతో కూడిన వానలు
- ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు
- వచ్చే బుధవారానికి బంగాళాఖాతంలో అల్పపీడనం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల శాఖ సూచన

వివరాలు 2లో..



## జాతీయ విద్యా విధానానికి స్వస్తి... ద్విభాషా విధానాన్ని ప్రకటించిన స్టాలిన్




- రాష్ట్ర విద్యా విధానాన్ని ఆవిష్కరించిన స్టాలిన్
- ఇది జాతీయ విద్యా విధానానికి నిర్ణయాత్మక విరామంలాంటిదన్న సీఎం
- సైన్స్, ఏఐ, ఇంగ్లీష్ లకు పెద్దపీట

పెన్ పవర్ డెస్క్:జాతీయ విద్యా విధానానికి తమిళ నాడు సీఎం స్టాలిన్ స్వస్తి పలికారు. జాతీయ విద్యా విధానం లోని త్రిభాషా విధానానికి పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ద్విభాషా విద్యా విధానాన్ని స్టాలిన్ ప్రకటించారు.

వివరాలు 2లో..

## ఎస్సీఓ సదస్సుకు రండి... మోదీకి ఆహ్వానం పలికిన చైనా

- ఈ నెలాఖరులో చైనాలో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సమావేశం
- సదస్సుకు హాజరుకానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- మోదీ పర్యటనను అధికారికంగా స్వాగతించిన చైనా ప్రభుత్వం
- 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత మోదీకి ఇదే తొలి చైనా పర్యటన
- సరిహద్దు వివాదంపై ఒప్పందం తర్వాత మెరుగవుతున్న సంబంధాలు

వివరాలు 2లో..



# ఎడిటర్ వ్యూ

## ప్రయాణ విరేచనాలతో పేగుపూత

విహార యాత్రలు, పర్యటనలు ఆహ్లాదం, మానసికోల్లాసం కలిగిస్తాయనటంలో సందేహం లేదు. కానీ ఆహారం విషయంలో జాగ్రత్తగా లేకపోతే విరేచనాలు పట్టుకోవచ్చు. ఇది పర్యటన ఆనందాన్ని దెబ్బతీయటమే కాదు.. కొన్నిసార్లు పేగుపూత (ఐబీఎస్) సమస్యనూ ప్రేరేపించొచ్చు. ఈ దీర్ఘకాల సమస్య ఇంటికి వచ్చిన తర్వాతా నెలలు.. చివరికి ఏళ్ల కొద్దీ వెంటాడుతూ రావొచ్చు. ఆశ్చర్యకరంగా అనిపించినా ఇలాంటి సమస్య తలెత్తే అవకాశముందని తెలుసుకోవటం చాలా ముఖ్యం.

ప్రయాణ సమయంలో విరేచనాల బారినపడ్డవారిలో ప్రతి 8 మందిలో ఒకరికి కనీసం ఆరు నెలల వరకూ దీని లక్షణాలు కొనసాగుతూ వస్తున్నట్టు ఒక అధ్యయనం పేర్కొంటోంది. అంతేనా? వీరిలో 80% మందిలో కనీసం ఏడాది వరకూ ఇబ్బంది పడుతున్నారు. పేగుపూత గలవారిలో విరేచనాలు లేదా మలబద్ధకం కనిపిస్తుంటారు. కొందరిలో రెండూ ఉండొచ్చు. అలాగే కడుపు నొప్పి, పొట్ట ఉబ్బరంతోనూ ఇబ్బంది పడుతుంటారు. ప్రయాణ అనంతరం తలెత్తే ఐబీఎస్‌ను ఇన్‌ఫెక్షన్ అనంతర ఐబీఎస్ (పీఐ-ఐబీఎస్) అంటారు. కొందరికిది జీవితాంత సమస్యగానూ మారొచ్చు. సుమారు 25% నుంచి 30% మందిలో పదేళ్ల తర్వాతా లక్షణాలు వేధిస్తుండటం గమనార్హం.

ఎందుకీ సమస్య?

ప్రయాణ అనంతర ఐబీఎస్‌కు మూలం బ్యాక్టీరియా, వైరస్ లేదా పరాన్నజీవుల ఇన్‌ఫెక్షన్లు. సాధారణంగా కలుషిత ఆహారం లేదా నీటిలోని క్యాంపైలోబ్యాక్టర్, ఇ.కొలి వంటి సూక్ష్మక్రిముల ద్వారా ఇవి సంక్రమిస్తాయి. ఈ ఇన్‌ఫెక్షన్లు తగ్గినా కూడా లక్షణాలు విడవకుండా వేధిస్తుంటే ప్రయాణ అనంతర ఐబీఎస్‌గా భావిస్తారు. ఇది ఎందుకు ప్రేరేపితమవుందనే దానిపై రకరకాల సిద్ధాంతాలు ఉన్నాయి. రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఒక ప్రొటీన్‌ను హానికరమైందని భావించి, దానిపై దాడి చేయటం కారణం కావొచ్చని ఒకటి చెబుతుంది. ప్రయాణ విరేచనాలతో ముడిపడిన షిగెల్లా, క్యాంపైలోబ్యాక్టర్, సాల్మొనెల్లా, ఇ.కొలి వంటి బ్యాక్టీరియా ఒక విషతుల్య పదార్థాన్ని విడుదల చేస్తాయి. ఇది పేగుల్లో ఉండే విన్‌క్యులిన్ అనే ప్రొటీన్‌ను పోలి ఉంటుంది ఈ ప్రొటీన్ పేగుల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. అయితే రోగనిరోధక వ్యవస్థ విషతుల్య పదార్థాన్ని, విన్‌క్యులిన్‌ను పోల్చుకోవటంలో పొరపడొచ్చు. ఇది విడుదల చేసే యాంటీబాడీలు పొరపాటున విన్‌క్యులిన్ మీదా దాడి చేస్తాయి. దీంతో పేగుల పనితీరు దెబ్బతింటుంది. కొన్నిరకాల బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెందుతుంది. ఇది ఐబీఎస్‌కు దారితీస్తుంది. ఈ సమస్య గల 56% మందిలో విన్‌క్యులిన్ యాంటీబాడీలు ఉంటున్నట్టు ఒక అధ్యయనంలో తేలింది. జియార్డియా వంటి పరాన్నజీవులతోనూ ప్రయాణ కాల విరేచనాలు పట్టుకోవచ్చు. పీఐ-ఐబీఎస్‌కు జియార్డియా ఎక్కువగా కారణమవుతుంది కూడా. అయితే ఇదేమీ విషతుల్యాలను విడుదల చేయదు. అంటే పేగుపూత సమస్యకు మరేదో దోహదం చేస్తోందన్నమాట. దీనికి కారణం పేగు బ్యాక్టీరియా అస్తవ్యస్తం కావొచ్చని భావిస్తున్నారు. ప్రయాణ కాల విరేచనాలతో మంచి, చెడు బ్యాక్టీరియా మధ్య సమతుల్యత దెబ్బతింటుంది. మంచి బ్యాక్టీరియా వాపు నివారణ గుణాలు కలిగుంటాయి. పేగుల నుంచి రక్తంలోకి హానికారకాలు చేరకుండా నియంత్రిస్తాయి కూడా. ఒకవేళ చెడు బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెందినట్టయితే దీర్ఘకాల వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) ప్రేరేపితమవుతుంది. ఇది మల విసర్జన తీరులో మార్పులకు దోహదం చేస్తుంది. చివరికి పేగుపూత లక్షణాలకు కారణమవుతుంది.

**ముప్పు ఎవరికి?**

చాలామంది ప్రయాణాలు చేస్తుంటారు. చాలామందికి విరేచనాలు పట్టుకోవచ్చు. అలాగని అందరికీ ఇవి పేగుపూతకు దారితీయవు. కొందరికే ఈ సమస్య ఎందుకు వస్తుందనేది కచ్చితంగా తెలియదు. ఇది ఆడవారిలో, పిల్లల్లో ఎక్కువ. కొందరిలో జన్యువులూ దీనికి కారణం కావొచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. కలుషితాహారంతో తీవ్రంగా విరేచనాలు పట్టుకున్నవారికి దీని ముప్పు ఎక్కువని చెబుతున్నారు. అప్పటికే ప్రయాణ అనంతర ఐబీఎస్ గలవారికి మరోసారి వచ్చే అవకాశమూ ఎక్కువగానే ఉంటుంది. వీరిలో లక్షణాలు మరింత తీవ్రంగానూ ఉండొచ్చు.

ప్రయాణాల సమయంలో విరేచనాలు పట్టుకోకుండా చూసుకోవటం చాలా ముఖ్యం. ఆహారం, నీరు ఎక్కువగా కలుషితమయ్యే చోట్లకు వెళ్లినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి.

పాశ్చరైజ్ చేయని పాలు, పాల పదార్థాలు.. పచ్చి ఆహార పదార్థాలు తినొద్దు. మాంసం, చేపలు, గుడ్ల వంటివి పూర్తిగా ఉడికించిన తర్వాతే తినాలి.

అపరిశుభ్రంగా ఉండే హొటళ్లు, వీధి బండ్ల వద్ద ఆహార పదార్థాలు తినొద్దు, పానీయాలు తాగొద్దు.

భోజనం చేసే ముందు, మల విసర్జన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.

ఒక మాదిరి విరేచనాలకు యాంటీబయాటిక్ మందులు వాడటం తగదనీ గుర్తుంచుకోవాలి. ఇవి పేగు బ్యాక్టీరియాను అస్తవ్యస్తం చేయటం వల్ల లక్షణాలు మరింత తీవ్రమవుతాయి. విరేచనాలు బాగా తీవ్రంగా ఉంటే యాంటీబయాటిక్స్ అవసరమవుతాయి. అదీ డాక్టర్ సలహాతోనే తీసుకోవాలి.

సురక్షితమైనదని తెలిస్తే తప్ప కుళాయి నీరు తాగొద్దు. బాటిళ్లలో అమ్మే నాణ్యమైన నీరే తాగాలి.

## మైక్రోసాఫ్ట్‌ను ఓపెన్‌ఏఐ మింగేస్తుంది...

- మొదటి పేజీ తరువాయి

ఈ అత్యాధునిక టెక్నాలజీని వినియోగదారులందరికీ ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించడం టెక్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్లను ఉద్దేశించి చేసిన ఒక వ్యాఖ్య ఇప్పుడు ప్రకంపనలు సృష్టిస్తోంది. ఓపెన్‌ఏఐ ప్రకటన వెలువడిన వెంటనే, ఎలాన్ మస్క్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, "ఓపెన్‌ఏఐ... మైక్రోసాఫ్ట్‌ను బతికుండగానే మింగేస్తుంది" అంటూ సత్య నాదెళ్లకు సూటి హెచ్చరిక జారీ చేశారు. ఏఐ రంగంలో ఓపెన్‌ఏఐకి మైక్రోసాఫ్ట్ ప్రధాన భాగస్వామిగా ఉన్న తరుణంలో మస్క్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**పీహెచ్‌డీ నిపుణుడితో సమానం: ఆల్ట్‌మన్**

జీపీటీ-5 విడుదలపై ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ మాట్లాడుతూ, ఇది ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ) దిశగా వేసిన అతిపెద్ద ముందడుగు అని అభివర్ణించారు. జీపీటీ-3ని ఒక హైస్కూల్ విద్యార్థితో, జీపీటీ-4ని కాలేజీ విద్యార్థితో పోల్చిన ఆయన, జీపీటీ-5 ఒక పీహెచ్‌డీ స్థాయి నిపుణుడితో సమానమని అన్నారు. దీని సామర్థ్యం చూసి తాను భయపడ్డానని, ఇది ఒకరకంగా 'మాన్‌హాటన్ ప్రాజెక్ట్' లాంటి క్షణమని వ్యాఖ్యానించారు. తాను పరిష్కరించలేకపోయిన ఒక క్లిష్టమైన సమస్యను జీపీటీ-5 సునాయాసంగా పరిష్కరించినప్పుడు, తాను పనికిరానివాడినని అనిపించిందని ఆల్ట్‌మన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

**మస్క్‌కు నాదెళ్ల కౌంటర్**

ఎలాన్ మస్క్ హెచ్చరికపై మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల హుందాగా స్పందించారు. "గత 50 ఏళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఇందులో ఉన్న అసలైన మజా అదే! ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకోవడం, భాగస్వామ్యాలు, పోటీ అన్నీ ఉంటాయి. మా అజూర్ ప్లాట్‌ఫామ్‌పై గ్రాక్ 4 కోసం ఎదురుచూస్తున్నాం, గ్రాక్ 5 కోసం కూడా ఆసక్తిగా ఉన్నాం" అని నాదెళ్ల బదులిచ్చారు. మైక్రోసాఫ్ట్ తన 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్, అజూర్ ఏఐ ఫౌండ్రీ వంటి అన్ని ప్రధాన ఉత్పత్తులలో జీపీటీ-5ను అనుసంధానించినట్లు ఆయన ప్రకటించారు.మరోవైపు, తన సొంత ఏఐ ప్లాట్‌ఫామ్ 'గ్రాక్'ను వెనకేసుకొచ్చిన మస్క్, ఇప్పటికీ 'గ్రాక్ 4 హెవీ' మోడలే అత్యంత శక్తిమంతమైనదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ప్రముఖ ఏఐ కోడింగ్ ఎడిటర్ 'కర్సర్ ఏఐ' కూడా తమ ప్లాట్‌ఫామ్‌లో జీపీటీ-5ను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించింది. తాము పరీక్షించిన వాటిలో ఇదే అత్యంత తెలివైన కోడింగ్ మోడల్ అని తెలిపింది. జీపీటీ-5 ఉచితంగా అందుబాటులోకి రావడంతో ఏఐ రంగంలో పోటీ మరింత తీవ్రరూపం దాల్చింది.

# మాట నిలబెట్టుకున్న మంత్రి - పేదలకు గూడు కట్టిస్తున్న వాసంశెట్టి సుభాష్

- మొదటి పేజీ తరువాయి

మానవతా విలువలు, బాధ్యతా నైపుణ్యం, ప్రజల పట్ల ఉన్న అనురాగానికి నిలువెత్తు నిదర్శనమైంది.

**గుండెల్లో గూడు కట్టుకున్న మంత్రి**

గొల్లపాలెం తోటకాలనీకి చెందిన సుందరపల్లి జ్యోతి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి చిన్న డేరాలో జీవిస్తున్న కష్టాల కథను విన్న మంత్రి, అక్కడే నిలబడి "మీ ఇంటిని నేను కడతాను" అన్న మాట ఇచ్చారు. మాట ఇచ్చిన కొద్దికాలానికే, శుక్రవారం అక్కడే భూమి పూజ చేసి ఇల్లు నిర్మాణాన్ని ప్రారంభించారు. అంతే కాదు, నిర్మాణం పూర్తయ్యే వరకు ఆ కుటుంబాన్ని అద్దె ఇంటిలో ఉంచి, అద్దె ఖర్చు తానే భరిస్తానని ప్రకటించడం ఆయన బాధ్యతాయుతమైన నిర్ణయానికి నిదర్శనం.

**సేవా పథంలో ముందుంటూ %-% ఉపాధి హామీ**

ఖత ఇద్దరు కుమార్తెలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. దీనితో ఆ కుటుంబంలో ఆనందం అట్టుడికింది. కన్నీటి ధారల మధ్య కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి పట్ల గాఢమైన ఆభారాన్ని వ్యక్తం చేశారు.

**ప్రజల కళ్లలో దేవుడిగా మెరిసిన నాయకుడు**

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. "ఇదే మానవత్వం, ఇదే నాయకత్వం" అంటూ మంత్రిని ప్రశంసలతో ముంచెత్తారు. ప్రేమ, కరుణ, సామాజిక సేవా స్ఫూర్తికి మానవ రూపమే సుభాష్ గారు అని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలోకూటమి నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి, చవ్వాకుల నారాయణ మూర్తి, గుబ్బల ఏసురాజు, అంగర కృష్ణ, తోట కృష్ణ, వనుం వీరబ్రహ్మం, నక్క శ్రీను, అంగర శ్రీను, కోకా హరి, దడాల

నాగార్జున, పుణ్య మంతుల రామకృష్ణ, పోతురాజు భీమారావు, సర్పంచ్ పోతుల గనిరాజు, దేగల సతీష్, సలాది వీరభద్రరావు, కోట తాతబ్బాయి, పెంకే అప్పారావు, గుండా సత్తిబాబు, వాటర్ ప్లాంట్ నాని, ఆల్బోస్ చిన్న, నాగార్జున, వనమాడి శ్రీను, వల్లు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఈ ఘటన మానవత్వం ఏనాడూ శూన్యంకాదని.. మంచి నాయకులు ఉంటే మార్పు తప్పక కలుగుతుందనే విషయాన్ని మరోసారి నిరూపించింది. మాట ఇవ్వడం ఒక్కటే కాదు, ఆ మాటకు నిలిచే నేతలెప్పుడూ ప్రజల గుండెల్లో ఉండిపోతారు.

# న్యాయం కోసం ఇంకెన్నాళ్లు పోరాడాలి..?

తన తండ్రి, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులతో పాటు తాను కూడా ప్రతి వాయిదాకు కోర్టుకు హాజరవుతున్నానని, అసలు శిక్ష నిందితులకా లేక తనకా అన్నది అర్థం కావడం లేదని ఆయన కుమార్తె డాక్టర్ సునీత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి 74వ జయంతి సందర్భంగా పులివెందులలోని ఆయన ఘాట్ వద్ద సునీత, ఆమె భర్త నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, కేసు విచారణలో జరుగుతున్న జాప్యంపై, గత ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.నిందితులంతా బయట స్వేచ్ఛగా తిరుగుతుంటే, న్యాయం కోసం తాను సుప్రీంకోర్టు నుంచి సీబీఐ కోర్టు వరకు తిరగాల్సి వస్తోందని సునీత వాపోయారు. "దాదాపు ఆరేళ్లు కావొస్తోంది. ఇంకా ఎంతకాలం ఈ పోరాటం చేయాలో తెలియడం లేదు. ప్రతి వాయిదాకు నిందితులతో పాటు నేను కూడా కోర్టుకు వెళ్తున్నాను. శిక్ష ఎవరికి పడుతోందో అర్థం కాని పరిస్థితి నెలకొంది," అని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.

గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేసు విచారణను పూర్తిగా నీరుగార్చిందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. "నాన్న హత్య జరిగిన రోజు ఘటనా స్థలంలో సాక్ష్యాలను చెరిపేశారు. రక్తాన్ని శుభ్రం చేయించారు. అప్పుడు పోలీసులు ఏం చేస్తున్నారు? వారిని బెదిరించారా లేక వారు తొత్తులుగా పనిచేశారా? వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అనుమానితులందరినీ విడిచిపెట్టారు. దర్యాప్తు అధికారులను మార్చేశారు. అనుమానం అవినాష్ రెడ్డి వైపు వెళ్తున్నప్పుడు, విచారణను అడ్డుకునే ప్రయత్నాలు చేశారు," అని సునీత ఆరోపించారు.

"గత ఐదేళ్లు అధికారంలో ఉండి, సాక్షులను బెదిరించి, కేసును నీరుగార్చిన వాళ్లు, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని అడగడం హాస్యాస్పదంగా ఉంది," అని ఆమె అన్నారు.

ఈ కేసులో న్యాయం వేగంగా జరిగేలా మీడియా, ప్రజలు తమ వంతుగా ఒత్తిడి తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చిన్నప్పుడు తమతో కలిసి ఆడుకున్న అవినాష్ రెడ్డి ఇలాంటి నేరానికి పాల్పడతాడని తాను కలలో కూడా ఊహించలేదని సునీత ఆవేదనతో పేర్కొన్నారు.

సీబీఐ విచారణ అసంపూర్తిగా ఉందని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాను. అప్పుడు పోలీసులను బెదిరించి సాక్ష్యాధారాలన్నీ తుడిపేశారు. ఇప్పుడు జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా మళ్లీ బెదిరించాలని చూస్తున్నారు. హింస లేని కొత్త పులివెందులను ప్రజలు చూడాలనుకుంటున్నారు. అందుకోసమే నేను పోరాడుతున్నాను" అని సునీత పేర్కొన్నారు.

# ఎస్సీఓ సదస్సుకు రండి... మోదీకి ఆహ్వానం పలికిన చైనా

భారత్, చైనా మధ్య సంబంధాల విషయంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. ఈ నెలాఖరులో టియాంజిన్ నగరంలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు వస్తున్న ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్నట్లు చైనా శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఈ ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి భారత ప్రధాని మోదీ వస్తున్న విషయాన్ని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బీజింగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ధృవీకరించారు. "ఎస్సీఓ టియాంజిన్ సదస్సు కోసం ప్రధాని మోదీ చైనాకు రావడాన్ని మేము స్వాగతిస్తున్నాం. అన్ని సభ్య దేశాల సమష్టి కృషితో ఈ సదస్సు విజయవంతమవుతుందని, ఎస్సీఓ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని విశ్వసిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాదాపు నాలుగేళ్ల పాటు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగాయి. అయితే, ఇటీవలే వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి గస్తీ విషయంలో ఇరు దేశాల మధ్య ఒక అంగీకారం కుదరడంతో ప్రతిష్టంభన వీడింది. ఈ సానుకూల వాతావరణంలోనే ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది. 2019 తర్వాత మోదీ చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం.

ఈ పర్యటనకు ముందు, ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవలే చైనాలో పర్యటించారు. ముఖ్యంగా, ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడాలని, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్ దోవల్ ఎస్సీఓ భద్రతా సలహాదారుల సమావేశంలో గట్టిగా నొక్కి చెప్పారు.

భారత్, చైనా, రష్యా, పాకిస్థాన్ సహా మొత్తం పది దేశాలు సభ్యులుగా ఉన్న ఎస్సీఓను 2001లో స్థాపించారు. ఈసారి టియాంజిన్‌లో జరిగే సదస్సు, సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా వెల్లడించింది. సుమారు 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమాలలో పాల్గొననున్నారు.

# పులివెందులలో టీడీపీ గెలిచే పరిస్థితి ఉంటే ఈ దాడులు ఎందుకు?

పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం పోలీసు, రెవెన్యూ యంత్రాంగం నిస్సిగ్గుగా పనిచేస్తోందని వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మండిపడ్డారు. పోలీసులు పచ్చ చొక్కాలు వేసుకుని వైసీపీ నేతలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఓటు వేయడానికి రాకుండా చేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడైనా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయా? అని ప్రశ్నించారు. రెండు దశాబ్దాల క్రితం బీహార్ లో ఉన్న పరిస్థితిని టీడీపీ ప్రభుత్వం ఏపీలో తీసుకొచ్చిందని అన్నారు.

పులివెందుల ఉప ఎన్నికతోనే రాష్ట్ర రాజకీయాలు తారుమారు అవుతాయా? అని లేళ్ల ప్రశ్నించారు. ఆరు పోలింగ్ కేంద్రాలను మార్చేశారని... ప్రజలు ఓటు వేయాలనుకుంటున్నారా? వద్దనుకుంటున్నారా? అని అడిగారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారనేది తెలుస్తుందని అన్నారు. ఉప ఎన్నికలో టీడీపీ గెలిచే పరిస్థితి ఉంటే ఈ దాడులు ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినప్పుడే సునీత (వివేకా కుమార్తె) బయటకు వస్తారని అన్నారు.

# ఈ నెల 13న అల్పపీడనం... ఏపీకి భారీ వర్ష సూచన

ఈ నెల 13వ తేదీ (వచ్చే బుధవారం) నాటికి వాయవ్య, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం ఏర్పడేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) స్పష్టం చేశాయి. దీని ప్రభావంతో ఏపీలో విస్తారంగా, పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించాయి. మరో వైపు ద్రోణి ప్రభావంతో రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా రేపు (శనివారం) ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడతాయని హెచ్చరించారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదవుతాయని పేర్కొన్నారు.

# పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్... భారత్ కు రావాలని ఆహ్వానం

రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించిన కీలక తరుణంలో, ప్రధాని నరేంద్ర మోదీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో సంభాషించారు. ఈ పరిణామం అంతర్జాతీయ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇరువురు దేశాధినేతల మధ్య జరిగిన ఈ సంభాషణలో పలు వ్యూహాత్మక అంశాలు చర్చకు వచ్చాయి.ఈ సంభాషణ సందర్భంగా, ఉక్రెయిన్‌లో నెలకొన్న తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు తెలిసింది. అయితే, ఈ సంక్షోభానికి శాంతియుత చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమవుతుందని భారత్ తన స్థిరమైన వైఖరిని మరోసారి పునరుద్ఘాటించింది. వివాద పరిష్కారానికి హింస మార్గం కాదని భారత్ మొదటి నుంచి చెబుతున్న విషయం తెలిసిందే.ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక

సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లే మార్గాలపై కూడా ఇరువురు నేతలు చర్చించుకున్నారు. భారత్-రష్యాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు. ఈ క్రమంలో, ఈ ఏడాది చివర్లో జరగనున్న 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొనేందుకు భారత్‌కు రావాల్సిందిగా అధ్యక్షుడు పుతిన్‌ను ప్రధాని మోదీ సాదరంగా ఆహ్వానించారు.

# జాతీయ విద్యా విధానానికి స్వస్తి... ద్విభాషా విధానాన్ని ప్రకటించిన స్టాలిన్

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు తమిళనాడు రాష్ట్ర విద్యా విధానాన్ని స్టాలిన్ ఆవిష్కరించారు. ఈ విధానం కేంద్ర జాతీయ విద్యా విధానానికి నిర్ణయాత్మక విరామంలాంటిదని సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా విధానంలో సైన్స్, ఏఐ, ఇంగ్లీష్ లకు పెద్దపీట వేశారు. 11, 12 తరగతుల మార్కుల ఆధారంగా యూజీ అడ్మిషన్లు ఉంటాయని తెలిపారు.తమిళనాడు విద్యా శాఖ మంత్రి అన్బిల్ మహేశ్ మాట్లాడుతూ... 10వ తరగతి వరకు రాష్ట్ర బోర్డు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సహా అన్ని బోర్డులలో విద్యార్థులు తమిళం చదువుతారని చెప్పారు. మరోవైపు మాజీ గవర్నర్, బీజేపీ నాయకురాలు తమిళిసై సౌందరరాజన్ తమిళనాడు విద్యా విధానాన్ని తప్పుబట్టారు. ఇది రాష్ట్ర అహంకార విధానమని చెప్పారు. స్టాలిన్ ప్రభుత్వం విద్యను కుదించాలని కోరుకుంటోందని అన్నారు.

# ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే... మీపై మేం దాడి చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. "రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు'. ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారు. అంటే మీరు పేదలపై దాడి చేస్తున్నారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకోవచ్చని అనుకుంటే పొరపాటే. సమయం పట్టొచ్చు, కానీ మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటాం" అని రాహుల్ హెచ్చరించారు.

బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని కేవలం ఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై తాము దృష్టి సారించామని, అక్కడే బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మహాదేవపురలో మొత్తం 6.5 లక్షల ఓటర్లు ఉంటే, అందులో 1.25 లక్షల ఓట్లను దొంగిలించారు. అంటే ప్రతి ఆరుగురిలో ఒక ఓటును తారుమారు చేశారు" అని ఆయన వివరించారు.

**ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని రాహుల్ ఆరోపించారు.**

1. సుమారు 12,000 మంది నకిలీ ఓటర్లు ఐదారు పోలింగ్ బూత్‌లలో ఓటు వేశారు.
2. దాదాపు 40,000 ఓట్లను నకిలీ ఐడీలతో నమోదు చేశారు.
3. ఒకే ఇంటి చిరునామాపై వందల ఓట్లు నమోదు చేశారు. ఒక బీజేపీ నేత ఇంట్లో 40 మంది ఓటర్లు ఉన్నట్లు చూపగా, తాము వెళ్లి చూస్తే అక్కడ ఎవరూ లేరని తెలిపారు.
4. దాదాపు 4,000 మంది ఓటర్లకు ఫొటోలు లేవని, ఉన్నా అవి అస్పష్టంగా ఉన్నాయని చెప్పారు.
5. ఫారం 6 ద్వారా కొత్తగా చేర్చిన 34,000 ఓట్లలో చాలా మంది 89 నుంచి 95 ఏళ్ల మధ్య వయసు వారే ఉండటం అనుమానాలకు తావిస్తోందని అన్నారు.

ఎన్నికల కమిషన్ రాజ్యాంగం కోసం పనిచేయాలి కానీ, బీజేపీ కోసం కాదని రాహుల్ గాంధీ హితవు పలికారు. దేశవ్యాప్త ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, పోలింగ్ వీడియో రికార్డింగ్‌లను విడుదల చేస్తే, ఈ మోసం కేవలం కర్ణాటకకే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా జరిగిందని నిరూపిస్తామని ఆయన సవాల్ విసిరారు. ఈ పోరాటంలో తాను ఒంటరి కాదని, దేశంలోని ప్రతిపక్షాలన్నీ ఇదే ప్రశ్నను లేవనెత్తుతున్నాయని, ఈసీ వెంటనే డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు.

# వైసీపీకి పులివెందులలో ఓటమి భయం పట్టుకుంది

- మొదటి పేజీ తరువాయి

గందరగోళం సృష్టిస్తూ, ఆ నిందను టీడీపీపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆమె విమర్శించారు.పులివెందులలో నెలకొన్న పరిస్థితులపై మంత్రి సవిత మాట్లాడుతూ, "వైసీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు, బెదిరింపుల కారణంగా వైఎస్ వివేకానంద రెడ్డి జయంతి కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆయన కుమార్తె సునీత కూడా భయపడుతున్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న దాడుల వెనుక వైసీపీ నేతలే ఉన్నారు. వారే దాడులు చేయించి, దాన్ని టీడీపీకి అంటగట్టాలని చూస్తున్నారని సునీత ఆవేదన వ్యక్తం చేశారు" అని సవిత తెలిపారు.

పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు. "గత ఏడాదిగా పులివెందులలో ప్రశాంత వాతావరణం నెలకొంది. మా సూపర్‌సిక్స్ పథకాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ సానుకూలతల నేపథ్యంలో ఇక్కడి రెండు స్థానాలనూ టీడీపీ కైవసం చేసుకుంటుంది. ఈ నిజాన్ని జీర్ణించుకోలేకే వైసీపీ నేతలు ధర్నాలు చేయడం, పోలీసులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు.'జగన్ రప్పా.. రప్పా' వంటి నినాదాలు, వైసీపీ నేతల అసభ్యకర వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, టీడీపీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యబద్ధంగానే ఎన్నికలను ఎదుర్కొంటుందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

### వైఎస్సార్ విగ్రహాన్ని దొంగల్లా తొలగించారు..

# చెయ్యి విరిగిపోయింది

- మొదటి పేజీ తరువాయి

సమయంలో మున్సిపల్ అధికారులు తొలగించారు.

వైఎస్ విగ్రహాన్ని తొలగించడంపై వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విగ్రహం తొలగించిన ప్రదేశంలో వైసీపీ నేతలు దేవినేని అవినాశ్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, మొండితోక జగన్ మోహన్ రావు ఆందోళన చేపట్టారు. వైసీపీ కార్యాలయం నంచి గాంధీ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లారు. విగ్రహం తొలగించిన ప్రదేశంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించిన ప్రదేశంలో మొబైల్ విగ్రహాన్ని వైసీపీ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా దేవినేని అవినాశ్ మాట్లాడుతూ... కోర్టు దృష్టికి తీసుకెళితే, విగ్రహాన్ని తొలగించబోమని అధికారులు చెప్పారని... కానీ, అర్ధరాత్రి దొంగల్లా విగ్రహాన్ని తొలగించారని మండిపడ్డారు. వైఎస్ విగ్రహాన్ని చూస్తే చాలా బాధేసిందని... విగ్రహం చెయ్యి విరిగిపోయిందని చెప్పారు. దీని వెనుక ఎవరున్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. వైసీపీ హయాంలో నందిగామ ప్రశాంతంగా ఉందని... కానీ, కూటమి ప్రభుత్వం రాగానే కావాలనే గొడవలు సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడైతే విగ్రహాన్ని తొలగించారో మళ్లీ అక్కడే విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని చెప్పారు.

## తొండమాన్ పురం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ



**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 8 :** తొండమాన్‌పురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చతుష్టార్చన, పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఇందులో మూలమూర్తులు, ధ్వజస్తంభం, పరివార దేవతలకు, ఉత్సవ మూర్తులకు పవిత్రలు సమర్పించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుదీర్, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప అన్నమయ్య జిల్లా

# రికార్డు స్థాయిలో హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు

**– రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**– వజ్రకరూరు మండలం రాగులపాడు వద్దనున్న పంప్ హౌస్‌ను పరిశీలించిన మంత్రి**

**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 08 :** రికార్డు స్థాయిలో.. కేవలం 100 రోజుల్లో.. ఎంతో శ్రమకోర్చి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేశామని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు వద్ద ఉన్న పంప్ హౌస్ ను మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద ప్రతిరోజు 8 నుంచి 10 పంపుల వరకు పనిచేస్తున్నాయన్నారు. వర్షాలు ఎక్కువ వచ్చిన రోజున కంట్రోల్ కోసం తగ్గించడం, తర్వాత వెంటనే పది పంపులకు పెంచడం, ఈ రకంగా మైంటైన్ చేస్తున్నారన్నారు. రికార్డు స్థాయిలో మొదటి సంవత్సరంలోనే, కేవలం 100 రోజులు లక్ష్యం పెట్టుకుని ఒకే దగ్గర, ఉరవకొండ ప్రాంతంలోనే దాదాపు రెండు 270 ఎక్సవేటర్లు ఒక కాంట్రాక్టర్ తో, దాదాపు అంతే స్థాయిలో రెండవ కాంట్రాక్టర్ తో పనిచేయించడంతో ఈరోజు హంద్రీనీవా కాలువ నీటి సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకోగలిగామన్నారు. ఆ తర్వాత డిస్ట్రిబ్యూటర్లను ఏం చేయాలి, పిల్ల కాలువలకు నీరు ఎలా తీసుకువెళ్లాలి అనేది ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఎంతో కష్టమైనా కూడా, ఆర్థిక ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో తాము ఎప్పుడూ కష్టం అనుకోలేదని, ఇష్టపడి చేసిన పనిగా భావిస్తున్నామన్నారు. జిల్లా రైతులకు ఒక నమ్మకాన్ని ఇచ్చే నీళ్లను చూస్తే మాకు చాలా ఆనందంగా ఉందని, ఇదే రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి హంద్రీనీవా మీద ఉన్న అన్ని ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి మమ్మల్ని గెలిపించిన జిల్లా రైతాంగం రుణం తీర్చుకుంటామన్నారు. జగన్ మోహన్ రెడ్డి 2019లో ఉరవకొండ జలదీక్షకు వచ్చి మూడు నెలల్లో హంద్రీనీవా పనులు ప్రారంభిస్తామని చెప్పి ఐదు నెలల్లో గంప మన్ను తీయలేదని, అయితే ఇవాళ మీరు చూస్తున్నారని ఒక సంవత్సరంలో తాము పని చేయగలిగామన్నారు. తమకు



రైతులు, జిల్లా పట్ల నిబద్ధత, చిత్తశుద్ధి ఉందని, వారు కేవలం మాటలు చెప్తే, మాకు అప్పుల సంసారాన్ని ఇచ్చినా సరే మేము ఎంతో శ్రమకోర్చి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేశామన్నారు. రైతుల నమ్మకాన్ని వమ్ము కానీయకుండా పని చేస్తామని తెలియజేస్తున్నామన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా వస్తున్న నీటితో పీఏబీఆర్ డ్యాంను నింపుతున్నామని, మొత్తం జిల్లాకు నీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. వ్యవస్థలో ఎక్కడ తక్కువైతే అక్కడ నీరు వాడుకునేటట్టు పీఏబీఆర్ కు తీసుకు వచ్చి, తుంగభద్రలో పది టీఎంసీలు తక్కువ పడుతున్నాయని, ఎంత మేరకు అయితే అంత మేరకు వాటిని కూడా కవర్ చేసేలా తీసుకెళ్తున్నామన్నారు. పీఏబీఆర్ ని, ఆ తర్వాత ఎంపిఆర్ ని బలోపేతం చేస్తామని, జిల్లాలో ఉన్న ప్రతి రిజర్వాయర్ కు, అవకాశం ఉన్న ప్రతి చెరువుకు నీరంధించే విధంగా హంద్రీనీవాని రూపొందిస్తామన్నారు. సాధ్యమైనంత తొందరగా అన్ని పనులు పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఉన్న పిల్ల కాలువల అభివృద్ధికి ప్రతిపాదనలు అన్ని సిద్ధమయ్యాయని, వాటిని కూడా తొందర్లోనే మంజూరు చేసి ఆ పనులను కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





## ప్రశాంత పోలింగ్ నిర్వహణకు చర్యలు

**ఎస్పీతో కలిసి పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన**






**కడప, పెన్ పవర్ ఆగష్టు 8 :** ఈ నెల 12న పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో జరగనున్న జెడ్పిటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు పులివెందుల, ఒంటిమిట్ట మండలాల పరిధిలో సమస్యాత్మకంగా గుర్తించిన పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, ఆర్వో ఓబులమ్మలతో కలిసి పరిశీలించారు. ముందుగా పులివెందుల మండలంలోని కనంపల్లె (ఎంపిపి స్కూల్), మొట్నూతల (ఎంపిపి స్కూల్), ఇ-కొత్తపల్లె (ఆదర్శ పాఠశాల), నల్లపురెడ్డి పల్లె (జెడ్పి హైస్కూల్), నల్లగొండువారిపల్లె (ఎంపీపీ స్కూల్) పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, ఏఆర్వో వెంకటపతి, డిఎస్పీ మురళి, తహశీల్దార్లు, ఎంపిడివోలు సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఒంటిమిట్ట మండలంలోని కొత్తమాధవరం (జెడ్పి హైస్కూల్) పోలింగ్ కేంద్రాన్ని, ఒంటిమిట్ట గ్రామంలో (జెడ్పి హైస్కూల్), మంటపంపల్లె (ఎంపీపీ స్కూల్) పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏఆర్వో రంగస్వామి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న సాధారణ ఎన్నికల పోలింగ్ ను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు మధ్య పోలింగ్ నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును ప్రశాంతంగా సద్వినియోగం చేసుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు.

## పుష్పగిరి గిరిప్రదక్షిణను విజయవంతంలి చేయండి : బొమ్మిశెట్టి రమేష్



కడప పెన్ పవర్ ఆగస్టు 8 : వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ, పంచ నదీ క్షేత్రం పుష్పగిరి క్షేత్రంలో శనివారం జరగబోయే గిరిప్రదక్షణను విజయవంతం చేయాలని రచయిత,చరిత్ర కారుడు బొమ్మి శెట్టిరమేష్ శుక్రవారం కోరారు. సుదూర ప్రాంతాలకు వెళ్ళటానికి సమయం లేక ,ఆర్థికంగా వెనకబడిన వారు,తక్కువ ఖర్చులో ఎక్కువ పుణ్యాన్ని పొందడానికి పుష్పగిరిలో గిరి ప్రదక్షిణ చేసి ఆ శివ,కేశవుల ఆశీర్వాదాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గిరి ప్రదక్షణ చేయటానికి అన్ని సదుపాయాలు ఉన్నాయని చెప్పారు. వయసు మళ్ళిన వారు కూడా చేయవచ్చునని తెలిపారు. ప్రదక్షణకు భక్తులు, యాత్రికులు, గ్రామీణ, పట్టణవాసులు విరివిగా పాల్గొని ఆ స్వామి కృపకు పాత్రులు కావాలనన్నారు. శ్రీ పుష్పగిరి తీర్థ క్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ సట్టి భారవి (9032463192), రాఘవేంద్రవర్మ (98855 86825) ను చరవాణిలలో సంప్రదించాలని ఆయన వెల్లడించారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం







**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 8 :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. ఈ పర్వదినాన అమ్మవారు బంగారు చీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థాన మండ పానికి వేంచేపు చేసి పద్మపీఠంపై ఆశీనులను చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోతర శత నామావళి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రోజా, చామంతి, మల్లె, సంపంగి, తులసి, పన్నీరు ఆకు, మరువము, తామరపూలు, వృక్షి వంటి సాంప్రదాయ పుష్పాలతో అమ్మవారిని ఆరాధించారు. ఈ సందర్భంగా అమ్మవారిని 9 గ్రంథులతో(నూలుపోగు) అలంకరించారు. ఒక్కో గ్రంథిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు. భవిష్యోత్తర పురాణంలో వ్యాస భగవానుడు వరలక్ష్మీ వ్రతం పూజావిధానాన్ని, మహత్యాన్ని తెలియజేశారని ఆలయ అర్చకులు శ్రీ శ్రీనివాస ఆచార్యులు తెలిపారు. పూర్వం శంకరుడు పార్వతిదేవికి ఈ వరలక్ష్మీ వ్రతం విశిష్ఠత, ఆచరించవలసిన విధానాన్ని తెలియ చేసినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. త్రేతాయుగంలో కుండలినీ నగరంలో నివసించిన చారుమతి అనే భక్తురాలు వరలక్ష్మీ నోము ఆచరించి పొందిన ఫల ప్రదాన్ని ఈ సందర్భంగా వివరించారు. సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి ప్రీతితో తిరుచానూరులో శ్రీ పద్మావతీ అమ్మవారు అవతరించారని, వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలకు సత్సంతానం, దీర్ఘమాంగల్యసౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం వంటి ఎన్నో మహాఫలాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. తరువాత 12 రకాల వివిధ నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. అనంతరం మహా మంగళ హారతితో వరలక్ష్మీ వ్రతం ముగిసింది. ఈ సందర్భంగా టిటిడి ఈవో శ్రీ జె.శ్యామల రావు మీడియాతో మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు చెప్పారు. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడికి అమ్మవారి ప్రసాదాలు అందించేలా చర్యలు చేపట్టామన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో వ్రతంలో పాల్గొన్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, తదితర ఏర్పాట్లు చేశామన్నారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు వీక్షించేలా ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందించామన్నారు. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా టిటిడికి చెందిన 52 ఆలయాల్లో 8 లక్షల గాజులు, 1.60 లక్షల కంకణాలు, 1.60 లక్షల పసుపు దారాలు, 1.60 లక్షల కుంకుమ ప్యాకెట్లు, లక్ష్మీ అష్టోత్తర శతనామావళి పుస్తక ప్రసాదాలను అందించామన్నారు.

**భక్తులను విశేషంగా అకట్టుకున్న వ్రత మండపం :** టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఆస్థాన మండపంలో ఏర్పాటు చేసిన వ్రత మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. 40 మంది సిబ్బంది, 3 టన్నుల సంప్రదాయ పుష్పాలు, ఆరు రకాల 30 వేల కట్ ఫ్లవర్స్ తో మూడు రోజుల పాటు శ్రమించి అమ్మవారి ఆలయం, ఆస్థాన మండపం, వ్రత మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఇందులో బత్తాయి, ఆపిల్ వంటి ఫలాలు, వివిధ సంప్రదాయ పుష్పాలతో వ్రత మండపాన్ని అద్భుతంగా రూపొందించారు. మండపం పైభాగంలో గజ లక్ష్మీ అమ్మవారు, కింది భాగంలో రెండు వైపుల ఐరావతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆస్థాన మండపాన్ని అష్టలక్ష్మి మూర్తులతో, రోజాలు, తామరపూలు లాంటి రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. చెన్నైకి చెందిన దాత విరాళంతో పుష్పాలంకరణ చేపట్టామని ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు తెలిపారు. భక్తులందరూ వ్రతాన్ని వీక్షించేందుకు వీలుగా ఆస్థాన మండపంలో, పుష్కరిణి వద్ద, వాహన మండపం వద్ద, ఫ్రైడే గార్డెన్స్, తొలప్ప గార్డెన్ వద్ద కలిపి 5 ఎల్‌ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

**స్వర్ణరథోత్సవం :** వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, జి.భానుప్రకాశ్ రెడ్డి, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ దివాకర్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, హెడిపిపి సెక్రటరీ శ్రీరాం రఘునాథ్, విజివోలు శ్రీ సురేంద్ర, రాంకుమార్, ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ రమేష్, శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







## టిటిడి అనుబంధ ఆలయాలలో ఘనంగా సౌభాగ్యం

**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 8 :** టిటిడి మరియు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆగష్టు 8వ తేదీ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా 52 టిటిడి అనుబంధ ఆలయాలలో సౌభాగ్యం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు, పుస్తక ప్రసాదాలు అందించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలోని టీటీడీకి ఆలయాలలో సౌభాగ్యవతులకు గాజులు, కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, పసుపు దారాలు, శ్రీ పద్మావతీ అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించారు. తిరుచానూరు, నారాయణవనం , శ్రీకాకుళం, కార్వేటినగరం, దేవుని కడప, ఒంటిమిట్ట, హైదరాబాద్, సీతంపేట, పిఠాపురం, కీలపట్ల, అనంతవరం, రాజాం, సరిమల్లె, అమరావతి, విజయవాడ తదితర 52 ఆలయాల్లో సౌభాగ్యం కార్యక్రమం కింద సౌభాగ్యవతులకు గాజులు, కుంకుమ, పసుపు దారాలు, కంఃణాలను స్థానిక అధికారులు, శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. దాతల సహకారంతో 8 లక్షల గాజులు, 1.60 లక్షల కంకణాలు, 1.60 లక్షల పసుపు దారాలు, 1.60 లక్షల అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించారు. ఆయా ఆలయాలకు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### భాష్యం విద్యార్థి భవితేజన్ రెడ్డికి

## నేషనల్ స్థాయిలో గుర్తింపు

### – కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అభినందనలు




**కడప పెన్ పవర్ ఆగస్టు 8 :** భాష్యం స్కూల్ (ఐటిఐ సర్కిల్ బ్రాంచ్)కు చెందిన విద్యార్థి భవితేజన్ రెడ్డి, నేషనల్ అస్ట్రానమీ & సైన్స్ ఒలింపియాడ్‌లో అఖిల భారతస్థాయి 51వ ర్యాంక్ ఎఐఆర్ 51) సాధించి జాతీయ స్థాయిలో ప్రతిభను చాటారు. ఈ విజయం ద్వారా ఐఎస్ఆర్ఓ హైదరాబాద్‌ను సందర్శించే అరుదైన అవకాశం విద్యార్థికి లభించింది.ఇది కడప జిల్లాకు రెండు విధాలా గర్వించదగిన సందర్భంగా నిలిచింది. భవితేజన్ రెడ్డి శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం, మరియు భాష్యం టీచర్ల మార్గదర్శకత ఈ విజయానికి ముఖ్యమైన ఆధారాలు. భాష్యం విద్యార్థులు ప్రతీ రంగంలోనూ అగ్రస్థానాల్లో నిలుస్తూ, తమ ప్రతిభను నిరూపించుకుంటున్నట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## ఉద్యానవన పంటల అభివృద్ధికి ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు...

### న్యూఢిల్లీలో నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసిన అనంతపురం : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 08 :** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ శుక్రవారం న్యూఢిల్లీలో నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియారంజన్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమగ్ర ఉద్యానవన అభివృద్ధి మిషన్ కింద అనంతపురం జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించి, వీటిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ చర్చలో భాగంగా గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం రూ.505 కోట్లలో సుమారు రూ. 300 కోట్లు విడుదల చేయకపోయిన విషయాన్ని అధికారులు వెల్లడించగా, ఇది సరికాదని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కుప్పంలో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఈ) ను అనుసరించి, చిత్తూరు జిల్లా కుప్పం, పల్నాడు, అరకు ప్రాంతాల్లో కొత్తగా సిఓఈలు ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో అరటి, పప్పాయ, చీనీ, దానిమ్మ, జామ, సపోటా, టమాటో వంటి ఉద్యానవన పంటల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని ఎంపీ అధికారులను కోరారు. అంతేకాకుండా, రైతులకు అవసరమైన కోల్డ్ స్టోరేజీలు, పోస్ట్ హార్వెస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు వంటి పెండింగ్ ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని, తద్వారా రైతులకు మార్కెట్ లింకేజీలు విలువ జోడింపు అవకాశాలు కల్పించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. రైతుల అభ్యున్నతి మరియు ఉద్యానవన రంగ అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిబద్ధతతో ఉండాలని, అనంతపురం జిల్లా ఉద్యానవన రంగంలో ముందంజ వేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ స్పష్టంచేశారు.




## శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం





**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 8 :** కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా వర లక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామి, అమ్మవార్లను మేల్కొల్పి మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయ ఊంజల మండపంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోతర శత నామావళి నిర్వహించారు. అనంతరం శ్రీ వరలక్ష్మీ వ్రతం మహత్యాన్ని ఆలయ అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రవి, సూపరింటెండెంట్ ముని శంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని పారదర్శకంగా అమలు చేయండి : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**వైయస్సార్ కడప పెన్ పవర్ ఆగస్టు 8 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇసుక పంపిణీ విధానాన్ని పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు రూమ్ పాలనందు వర్షాకాలం నేపథ్యంలో ఇసుక లభ్యత , ఉచిత ఇసుక పంపిణీ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... వర్షాకాల సమయంలో ఇసుక సరఫరా పాయింట్లు నిర్వహించే ఏజెన్సీ ల కార్యనిర్వాహక ఖర్చుల చెల్లింపు పై చర్చించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రస్తుతం అమలులో ఉన్న రేట్లనే కొనసాగించడానికి నిర్ణయించామన్నారు. అయితే, ఏటూరు పి అనంతపురం పూడికతీత (డిసిల్టేషన్ లకు సంబంధించి మరొకసారి పరిశీలించి కమిటీ ముందు నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న ప్రజా ప్రయోజన వ్యాజ్యమునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇచ్చిన నివేదికల ప్రకారము జిల్లాలో 2021-2024 మధ్య ఇసుక తవ్వకాలు జరిపిన 69 ప్రదేశాలకు గాను అప్పుడు ఇసుక తవ్వకాలు నిర్వహించిన జై ప్రకాష్ వెంచర్స్ మరియు ప్రతిమా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ లకు సంజాయిషీ నోటీసులు జారీ చేయవలసినదిగా తీర్మానించారు. ప్రస్తుతం ఏర్పాటు చేయబడిన జిల్లా స్థాయి టాస్కోర్స్‌ను బలోపేతం చేకూర్చే విధంగా మండల స్థాయి టాస్కోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇసుకపై వచ్చే ఆదాయ వ్యయాలను పర్యవేక్షించడానికి ఒక ఆడిటర్ ను నియమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, గనులు భూగర్భ శాఖ డిడి శ్రీవెంకట సాయి,సంబదిత ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


## మన బంధు స్పెషల్ డ్రైవ్... మానసిక అనారోగ్య వ్యక్తులను గుర్తుంచుట...




**అనంతపురం పెన్ పవర్ ఆగస్టు 8 :** అనంతపురం నుండి మన బంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానసిక అనారోగ్య వ్యక్తులకు వైద్యం అందించడం ద్వారా ఆరోగ్య వంతమైన జీవితాన్ని అనుభవించవచ్చును, అందులో భాగంగా ప్రాథమిక దశలోనే వారిని గుర్తించి వైద్య ం, సాత్విక ఆహారము అందించడం ద్వారా, అన్ని విధాల వారికి ఆరోగ్య వంతమైన జీవితాన్ని ఇవ్వగలమని మనోబంధు ఫౌండేషన్ ట్రస్ట్ రామకృష్ణమరాజు భూపతి విలేఖల సమావేశంలో తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా మన బంధు సేవా ఫౌండేషన్ బంధువుల ఆత్మీయ సహాయంతో విజయవంతం చేయగలరని కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అలాగే నిన్నటి రోజున ఆరోగ్యవంతమైన మానసిక వ్యక్తులను, మహిళలను, వారి కుటుంబ సభ్యులకు అప్ప చెప్పడం, కుటుంబ సభ్యుల సహకారం లేని వ్యక్తులను ప్రత్యేక హోములలో సేవలు నిర్వహించే మహోన్నతమైన దివ్య గుణములు, ఉన్నతమైన గుణములు కలిగిన అందరికీ మన బంధు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.




"Imagine a better future. Think that the world is becoming joyous and that better days are coming. Slowly, these things will happen!"
----- Daaji

"ఉన్నతమైన భవిష్యత్తును ఊహించండి. ఈ ప్రపంచమంతా ఆనందంతో నిండిపోయి, మంచి రోజులు వస్తున్నాయని ఊహించండి. నెమ్మదిగా ఈ విషయాలన్నీ సంభవిస్తాయి!"--- దాజీ

# హర్ ఘర్ తిరంగ ర్యాలీ







**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 08 :** అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీని నగరంలోని టవర్ క్లాక్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ ర్యాలీలో జిల్లా పర్యాటక అధికారి మరియు నోడల్ అధికారి జయకుమార్ బాబు, అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డిఈఓ ప్రసాద్ బాబు, తహసీల్దార్ హరికుమార్, క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, ఆన్ సెట్ మరియు పోలీసు శాఖ అధికారులు, అన్ని క్రీడా యువత, పౌరులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి జయకుమార్ బాబు, ఆర్డీఓ కేశవనాయుడు, తదితరులు మాట్లాడుతూ అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీని విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగ ప్రచారంలో భాగంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

## ఫుడ్ సేఫ్టీ ఉందో లేదో మీరే చూడండి : కమిషనర్ శ్రీ వీర పాండ్యా








**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 8 :** ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ శ్రీ వీరపాండ్య ఐఏఎస్ మరియు లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ వారి ఆదేశాల మేరకు ఈరోజు అనగా ఆగస్టు 8 వ తారీకు తిరుపతిలో పరిధిలో స్వీట్స్ అండ్ బేకరీస్ పై జాయింట్ కంట్రోలర్ మరియు లీగల్ మెట్రాలజీ అధికారులు ఆధ్వర్యంలో 17 బృందాలుగా ఏర్పాటు చేసి 35 వివిధ రకాల స్వీట్స్ బేకరీస్ దుకాణాల యందు తనిఖీలు చేపట్టబడ్డాయి ఈ తనిఖీలలో భాగంగా 31 ఆహార పదార్థాలను శాంపుల్స్‌గా సేకరించి విశ్లేషణ నిమిత్తం లాబరేటరీ పంపడమైనది ఎఫ్ఎస్ఎస్ఐ లైసెన్స్ నిబంధన ఉల్లంఘించి మరియు పరిశుభ్రత పాటించని రేణిగుంట యందు ఉన్న ఎఫ్బి ఫుడ్ ఫైనాన్స్ బేకరీ ఫుడ్స్‌కి నోటీసు ఇచ్చి ఫీజ్ చేయడమైనది అలాగే టూటీ ఫ్రూటీ తయారీని పరిశుభ్రత లేని కారణంగా కేసు నమోదు చేయడమైనది. ఈ తనిఖీలలో భాగంగా సుమారు 75 కేజీలు ఎక్స్పైరీ మరియు పాడైన ఆహార పదార్థాలను సీజ్ చేసి ధ్వంసం చేయడమైనది ఆహార నమూనా పరీక్ష ఫలితాలు వచ్చిన వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టబడును ఈ తనిఖీలలో వివిధ జిల్లాల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అధికారులు ఆహార భద్రత కల్తీ నిరోధక అధికారులు లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తిరుపతి జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జీ వెంకటేశ్వరరావు గారు మరియు స్టేట్ జాయింట్ ఫుడ్ కంట్రోలర్ అండ్ పూర్ణచంద్రరావు తెలియజేశారు.

## పి-4 విధానాన్ని అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలి

### – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**వైయస్సార్ కడప పెన్ పవర్, ఆగస్టు 8 :** జిల్లాలో పీ-4 పథకానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్,దత్తత ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు జేసి అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి4 పాలసీ,గ్రామ సభలు అసెస్మెంట్ సర్వేలు, వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు. పి 4 బంగారు కుటుంబాల దత్తత, మండలాల దత్తత,గ్రామాల దత్తత,ఆర్థిక అవసరాలు తీర్చే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు.ఆగస్టు 15 తేదీ నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు గుర్తించడానికి లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికీ 10.10 లక్షల బంగారు కుటుంబాలు, మార్గదర్శులను 1.12 లక్షలు గుర్తించి 67% పూర్తయిందని ఈ సందర్భంగా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. మిగిలి ఉన్న లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఎన్టీఆర్ బరోసా పెన్షన్, రెవెన్యూ సేవలు,వైద్య సేవలు,దేవాలయాలు సేవలు వంటి ప్రభుత్వ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.జిల్లాలలో పారిశ్రామిక అభివృద్ధి కి అవరోధాలు రాకుండా అందుకు సంబంధించిన ఎన్ ఓ సిలు,ఇతర రెవెన్యూ అంశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు.యూరియా పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వీసి అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....జిల్లాలో గ్రామసభల ద్వారా నిర్వహిస్తున్న అసెస్మెంట్ సర్వే త్వరతగతిన పూర్తి అవ్వాలన్నారు.డాక్యుమెంట్సు అప్లోడ్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, పి4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు, గ్రామ సభలు వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో యూరియా లో పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పతక నగదు జమ కావాలని ఈ అంశంలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాల న్నారు. ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో విశ్వేశ్వర నాయుడు,సీపీవో హాజరతయ్య,పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, వ్యవసాయశాఖ జేడీ చంద్రబాబు, డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడు కొండలు,పర్యాటక శాఖ అధికారి సురేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మనో బంధు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

# మానసిక అనారోగ్య వ్యక్తులకు వైద్యం అందించడం ద్వారా ఆరోగ్య...






**కడప పెన్ పవర్ ఆగస్టు 8 :** మనోబంధు ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో మానసిక అనారోగ్య రోగులను గుర్తించి వారిని ఒక నెలపాటు హాస్పిటల్ నందు ఉంచి మంచి ఆహారము, ఔషధము అందించిన యెడల తిరిగి ఆరోగ్యవంతులుగా మన సమాజంలో తిరిగి రావడం జరిగిందని, అందులో భాగంగా ఆగస్టు 8న మనోబంధు ఫౌండేషన్ కడప వారి ఆధ్వర్యంలో పులివెందులలో ఐదు మందిని పులివెందుల అర్బన్ హోమ్ లెస్ సెంటర్‌నందు మానసిక ఆరోగ్య భక్తులైన వారిని చేర్పించడం జరిగింది. తర్వాత అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం ముట్టాలా గ్రామానికి చెందిన బోయ రామచంద్ర వారి కుటుంబ సభ్యుల వద్ద చేర్చడంతో గ్రామంలోని ప్రజలందరూ ఎంతో సంతోషంతో కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. అలాగే వారి యొక్క తల్లి, అక్క, అన్నదమ్ములు మన బంధు ఫౌండేషన్ వారికి , మనోబంధు సిబ్బందికి, ముఖ్యంగా ఆ గ్రామ సమీపంలో పనిచేసే ప్రభుత్వ టీచర్ శశికళ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బాల సురేష్, టీచర్స్ శశికళ, మనోబంధు సేవ ఫౌండేషన్ ఏపీ కన్వీనర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపలే హంద్రీనీవా కాలువని రెండింతల సామర్థ్యానికి పెంచాం

### – రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలీగానే పని చేస్తా..

### – రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 08 :** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపలే హంద్రీనీవా కాలువని రెండింతల సామర్థ్యానికి పెంచామని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం వజ్రకరూరు మండలం శ్రీరామనగర్ మజారా పదవ వార్డు (బొడిసానిపల్లి) గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, నాగప్రతిష్ట, ధ్వజస్తంభ శిఖర మరియు గ్రామశిల ప్రతిష్ట మరియు శ్రీరామనగర్ కాలనీ ప్రారంభోత్సవ కార్యక్రమంలోన్ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈ శుభ కార్యక్రమంలో పాలుపంచుకోవడం చాలా సంతోషం అన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి గుడి ప్రారంభోత్సవం మరియు కొత్తగా ఒక గ్రామం 40 ఇళ్లు నివసించేలా ఏర్పాటు చేసుకోవడం ఆనందకరమన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా అందులో పాలు పంచుకోవడం తనకెంతో సంతోషమని, 1994 నుంచి ఇప్పటివరకు రాజకీయ అభివృద్ధిలో, ప్రతి దశలో ప్రజలంతా నన్ను ఆశీర్వదిస్తూ వచ్చారన్నారు. రాజకీయ ఎదుగుదలలో ఇంతటి మహోన్నత స్థాయికి తీసుకురావడానికి సహకరించిన నాయకులకు, ఉరవకొండ నియోజకవర్గం ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలీగానే పని చేస్తానని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, సమస్యలను పరిష్కారం చేయాలంటే నాపై ఉన్న నమ్మకం ఏ మాత్రం వమ్ము కానీయకుండా, మీ అందరి ఆశలు, ఆకాంక్షల్ని తీర్చడానికి భగవంతుడు శక్తి ఇచ్చిన మేరకు తాను పనిచేస్తానన్నారు. "మనుషులకు చేపలు తెచ్చి పెట్టడం కాదు.. చేపలు పట్టడం నేర్పించమని కార్ల్ మార్క్స్ చెప్పారని", మనుషులను వారి కాళ్లపై వాళ్లు నిలబడేలా చేయాలన్నారు. 2019 ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఉరవకొండకి వచ్చి అధికారంలోకి వస్తే మూడు నెలల్లో హంద్రీనీవా పనులు ప్రారంభిస్తామని చెప్పారని, అయితే ఐదేళ్లలో ఒక గంప మన్ను తీయలేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోపల ఆరు మోటర్ల నుంచి 12 మోటర్లకు వాడుకునేలా కాలువని రెండింతల సామర్థ్యానికి తీసుకువెళ్లడం జరిగిందని, అది తమ ప్రభుత్వానికి ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధి పట్ల ఉన్న



చిత్తశుద్ధి అన్నారు. తాను ఎక్కడ ఉన్న తన మనసు ఇక్కడే ఉంటుందని, నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకుంటానన్నారు. ఈరోజు హంద్రీనీవా మెయిన్ కెనాల్ ని పూర్తి చేశామని, తర్వాత పిల్ల కాలువలకు వెళతామని, రోడ్లు వేస్తున్నామని, స్కూల్ భవనాలను రూపుదిద్దే ప్రయత్నం చేస్తున్నామని, చెప్పినట్టుగానే ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇచ్చామని, పెన్షన్లను 4,000 చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేయడంలో రూపాయి ఎలా తీసుకురావాలి, ఎలా ఖర్చు పెట్టాలో నేర్పించే మహిళలే తనకు



స్ఫూర్తి అని అన్నారు. 10 లక్షల కోట్ల అప్పు ఉండి, లక్ష కోట్ల బిల్లులున్నా ఉన్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పెన్షన్ల పెంపు పథకాలన్నీ అమలు చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తాము ప్రజల కోసమే కష్టమైన పని చేస్తున్నామన్నారు. ప్రజలు, రైతుల జీవితాల్లో వెలుగు రావాలని హంద్రీనీవా కాలువని వెడల్పు చేశామని, తాను వస్తూ కాలవలో నీళు చూస్తే సంతోషం వేసిందన్నారు. గతంలో అభివృద్ధి పనులు చేయలేదని, గతానికంటే రెండింతలు సంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అనునిత్యం చెబుతున్నారని, అందుకు అనుగుణంగా భవిష్యత్తు కోసం, రేపటి తరం కోసం తాము కష్టపడి పని చేస్తున్నామన్నారు. రైతులు, మహిళల జీవితాల్లో మార్పు రావాలని లక్ష్యంగా కృషి చేస్తున్నామని, చెప్పినటువంటి మాటను ఎంత కష్టమైనా నిలబెట్టుకుంటామన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో అభివృద్ధిని ఇప్పటికే పరుగులు పెట్టిస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ఉరవకొండ పట్టణంలో 15 రోజులకు ఒకసారి నీళ్లు ఇచ్చేవారని, తమ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే, నూరు రోజుల్లోనే తాము పని చేసి రోజు విడిచి రోజు ఉరవకొండ పట్టణంలో నీరు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# సంస్కారం అనేది బట్టల్లోనో అందంలోనో లేదు : సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి

### - ఆత్మీయ స్పందన మన సంస్కారానికి నిదర్శనం. డాక్టర్ సునీత



Shri.S.Krishna Reddy
REGIONAL DIRECTOR, EDUCATIONAL CELL, A.P&TS



భార్యాభర్తలు ఇద్దరు డాక్టర్స్ . ప్రయాణంలో బాగా అలసి పోయారు అడవిలో రోడ్ పక్కనచిన్న గుడిసె కనిపించింది. టీకొట్టు అనుకోని కారు ఆపారు ఎవరైనా ఉన్నారా అని డాక్టర్ పిలిచాడు! ఒక స్త్రీ బయటకు వచ్చి ఏం కావాలి అన్నా? అనడిగింది. డాక్టర్ వాసు రెండు చిప్స్ ప్యాకెట్లు, ఒక బిస్కెట్ ప్యాకెట్ తీసుకుని, అక్క, రెండు కప్పులు టీ ఇవ్వరా, దయచేసి కొంచెం త్వరగా చేయండి, మేము ఇంకా చాలా దూరం ప్రయాణిం చాలి. అన్నాడు. ప్యాకెట్లు తీసుకుని కారు దగ్గరకు వెళ్లాడు. ఇద్దరూ చిప్స్, బిస్కెట్లు తిన్న తర్వాత కూడా టీ ఇంకా రాలేదు. కారు దిగి షాపు వద్ద ఉన్న కుర్చీలపై కూర్చున్నారు. వాసు మళ్ళీ పిలి చాడు. కొద్దిసేపటికి ఆ స్త్రీ బయటకు వచ్చి, అన్నా! పెరట్లో తులసి ఆకులు తీసుకు రావడానికి వెళ్ళాను, దానికి కొంచెం సమయం పట్టింది, టీ తయారవు తోంది. అంటూ కొద్దిసేపటి తర్వాత ప్లేట్లో రెండు పాత కప్పుల్లో వేడి వేడి టీ తెచ్చింది. మురికిగా ఉన్న ఆపాత కప్పులను చూసి, వాసు పూర్తిగా నిరాశ చెంది, ఏదో అనాలను కున్నాడుబీ కానీ వీణ చేయి నొక్కి, అతనిని ఆపింది. కప్పులు తీసుకోగానే తులసి, అల్లం సువాసన వెదజల్లింది. ఇద్దరూ టీ తాగారు. వారు తమ జీవితంలో ఇంత రుచికర మైన, సువాసనగల టీ మొదటి సారిగా తాగారు, ముందున్న సంకోచం అంతా మాయమై పోయింది. టీ తాగిన తర్వాత, వారు ఎంత ఇవ్వాలని ఆ మహిళను అడిగారు. ముప్పై రూపాయలు అని బదులిచ్చింది. వాసు ఆమెకి వంద రూపాయల నోటు ఇచ్చాడు. ఆ స్త్రీ, అన్నా, నా దగ్గర చిల్లరలేదు, దయచేసి నాకు ?30 చిల్లర ఇవ్వండి" అని చెప్పింది. డాక్టర్ వాసు ఆమెకు చిల్లర ఇవ్వడంతో, ఆ మహిళ వంద రూపాయల నోటును తిరిగి ఇచ్చేసింది. "చిప్స్, బిస్కెట్లు కూడా కొన్నాం కదా అన్నాడు వాసు. ఈడబ్బు దానికోసమే, టీ కోసం కాదు అని ఆ మహిళ చెప్పింది. ఐతే టీకి డబ్బులు ఎందుకు తీసుకోలేదు? అని అడిగాడు. "మేము టీ అమ్మం. ఇది హోటల్ కాదు అని ఆమె సమాధానం ఇచ్చింది. మరి టీ ఎందుకు చేసి చ్చావు?" అడిగాడు వాసు. "మీరు మా అతిథులుగా వచ్చి. టీ అడిగారు మా వద్దపాలు కూడా లేవు. పిల్లాడికోసం ఉంచిన కాసిని పాలు మాత్రమే ఉన్నాయి, నేను మిమ్మల్ని కాదనలేక, ఆ పాలతో టీ చేసి ఇచ్చాను. ఇప్పుడు నువ్వు పిల్లవాడికి ఏమి ఇస్తావు అడిగాడు ఒక్కరోజు పాలు తాగక పోతే ఏమీ అవదు. బాబు తండ్రికి అనారోగ్యంగా ఉంది, లేకుంటే ఊళ్లోకి వెళ్లి పాలు తెచ్చేవాడు. కానీ అతనికి నిన్నటి నుంచి జ్వరం. ఈ రోజు తగ్గితే రేపు పొద్దున్నే వెళ్లి పాలు తెస్తాడు అంది. ఆమె మాటలు విని వాసు, వీణ ఇద్దరూ నిశ్చేష్టులయ్యారు. నోరు మెదపలేక పోయారు! డాక్టర్ వాసు ఇలా అనుకున్నాడు, వాళ్ళు టీ అమ్మక పోయినా, ఈ అమ్మాయి తన బిడ్డకోసం ఉంచిన పాలతో మనకు టీ చేసి ఇచ్చింది, అది కూడా నేను అడిగానని ఒక అతిథిగా అనుకుని? సంస్కారంలో, నాగరికత చూపడంలో ఈ మహిళ నాకంటే చాలా ఎత్తులో ఉంది." "మేమిద్దరం డాక్టర్లం, మీ భర్త ఎక్కడ ఉన్నాడు అనడిగాడు వాసు. స్త్రీ వారిని లోపలికి తీసుకు వెళ్లింది ఆ ఇంట్లో ప్రతీది పేదరికంతో అరుస్తోంది. ఒక పెద్దమనిషి మంచం మీద పడుకుని ఉన్నాడు అతను చాలా సన్నగా ఉన్నాడు. డాక్టర్ వాసు వెళ్ళి అతని నుదుటి మీద చెయ్యి వేసాడు. అతని నుదురు, చేతులు చాలా వేడిగా ఉంది, వణుకు తున్నాడు కూడా.డాక్టర్ వాసు కారు దగ్గరకు వెళ్లి మందుల బ్యాగ్ తీసుకొచ్చాడు. రెండు మూడు మాత్రలు ఇచ్చి, ఈ మాత్రలు వల్ల అతనికి పూర్తిగా నయం అవదు, నేను నగరానికి తిరిగి వెళ్లి ఇంజెక్షన్లు, మందు బాటిల్ తీసుకొస్తాను అని చెప్పాడు. వీణను పేషెంట్ దగ్గరే ఉండమన్నాడు. అతను తన కారును తీసుకొని అరగంటలో, సిటీ నుండి మందు సీసాలు, ఇంజెక్షన్లు, కొన్ని పాల ప్యాకెట్లతో పాటు తిరిగి వచ్చాడు. పేషెంట్ కి ఇంజెక్షన్ ఇచ్చాడు, డ్రిప్ బాటిల్ పెట్టాడు. సెలైన్ బాటిల్ ఖాళీ అయ్యే వరకు ఇద్దరూ అక్కడే కూర్చు న్నారు. ఆ స్త్రీ తులసి అల్లం టీ మరోసారి తయారు చేసింది. ఇద్దరూ టీ తాగి, దానిని మెచ్చుకున్నారు. రెండు గంటల్లో పేషెంట్ కాస్త బాగుపడడంతో అక్కడి నుంచి ఇద్దరూ వెళ్లిపోయారు. కొన్ని రోజుల తర్వాత, వారు ఆ పిల్లాడి కోసం కొన్ని బొమ్మలు, పాల ప్యాకెట్లు తీసుకువచ్చారు. వారు ఆ దుకాణం ముందు ఆగి ఆ మహిళను పిలిచారు. భార్యాభర్త లిద్దరూ బయటకు వచ్చి వారిని చూసి చాలా సంతోషించారు. మీ మందులతో ఆ మరుసటి రోజే అతను పూర్తిగా కోలుకున్నాడు అని ఆ మహిళ చెప్పింది. డాక్టర్ వాసు చిన్నారికి బొమ్మలు, పాల ప్యాకెట్లు ఇచ్చారు. మళ్ళీ టీ తయారుచేయబడింది, సంభాషణలు జరిగాయి, స్నేహం ఏర్పడింది. వాసు తన అడ్రస్ ఇచ్చి, నువ్వు మా ఊరు వచ్చినప్పుడల్లా నన్ను కలువు అన్నాడు.... సిటీకి చేరుకోగానే డాక్టర్ వాసు ఆ మహిళ మాటలు మరిచి పోకుండా ఓ నిర్ణయం తీసుకున్నాడు. అతను తన ఆసుపత్రిలోని రిసెప్షనిస్ట్ తో ఇలా చెప్పాడు, "ఇక నుండి ఎవరైనా పేషెంట్లు వచ్చి నప్పుడు, వారి పేర్లు రాయండి, ఎటువంటి రుసుము వసూలు చేయవద్దు, ఇక నుండి ఫీజులు నేనే వసూలు చేసుకుంటాను." అప్పటి నుండి పేద పేషెంట్ల వద్ద నుంచి ఫీజులు వసూలు చేయడం మానేశాడు. పేషెంట్లు సంప న్నులు అని తెలిస్తే మాత్రం ఫీజు వసూలు చేసే వాడు. క్రమంగా, అతను నగరం అంతటా ప్రసిద్ధి చెందాడు. ఇతర వైద్యులు తెలుసుకుని, ఇది మా ప్రాక్టీస్‌ను తగ్గిస్తుందని, ప్రజలు తమని విమర్శిస్తా రని వారు భావించారు. వైద్య సంఘం ప్రెసిడెంట్ ని కలిసి వారు ఆందోళనకు దిగారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వాసుని కలవడానికి వచ్చి ఎందుకు ఇలా చేస్తున్నావు? అనడిగాడు. డాక్టర్ వాసు చెప్పిన సమాధానం విని అతను ఆశ్చర్యపోయాడు..... డాక్టర్ వాసు మాట్లాడుతూ.. జీవితంలో ప్రతి పరీక్షలోనూ మెరిట్ లో ఫస్ట్ ర్యాంక్ సాధిస్తూ వచ్చాను ఎంబీబీఎస్, ఎండీ చదివే సమయంలోనూ గోల్డ్ మెడలిస్ట్ నే.. సభ్యత, సంస్కారం, ఆతిథ్యంలో మాత్రం ఆ గ్రామానికి చెందిన ఆ పేద మహిళ నాకంటే ముందున్నది, ఇప్పుడింక నేను ఎలా వెనుకబడి ఉండగలను? అందుకే నేను ఆతిథ్యం, మానవ సేవలో కూడా గోల్డ్ మెడలిస్ట్ ని అవుదామను కుంటున్నాను. అందుకే నేను ఈ సేవను ప్రారంభించాను. నిజానికి, మన వృత్తి మానవాళికి సేవ చేయడానికి కానీ, డబ్బు సంపాదించడానికి కాదు. మానవాళికి సేవ చేసే అవకాశాన్ని భగవంతుడు మనకు ఇచ్చాడు అన్నాడు. ఇకపై నేనూ అదే స్ఫూర్తితో వైద్యసేవ చేస్తాను" అంటూ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వాసుకు నమస్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మనం చేసే సేవలో ఉత్సాహం ఉండాలి. మనం ఏమి చేసినా, ప్రతిఫలంగా ఏమీ పొందాలనే ఉద్దేశ్యం లేకుండా హృదయపూర్వకంగా చేయాలి. పట్టణంలో ఉన్నోడి కంటే అడవిలో ఉన్నోడికి ఇంత సంస్కారమా . సంస్కారం అనేది బట్టల్లోనో అందంలోనో లేదు మానవ జీవితానికి ఆత్మీయ స్పందన మన సంస్కారానికి గీటురాయి...

# శూన్యత్వమే సర్వస్వము

### – సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి




**కడప పెన్ పవర్ ఆగస్టు 8 :** శక్తివలన ఉపయోగం ఏముంది?ఉపనిషత్తులలో చెప్పినట్లు నీవు ఈ శరీరాన్ని విడచి వెళ్ళే సమయంలో నీవెంట తీసుకు వెళ్ళగలిగేది ఏమిటి?నీవు నీ శరీరాన్ని కూడా తీసుకు వెళ్ళలేవు.మరింక దేనిని తీసుకు వెళతావు?నీనుండి విడిపోని,వేరుపడని దానిని తీసుకునివెళ్ళు.ఎవరూ నీనుండి తస్కరించలేనిదానిని,సాక్షాత్తూ ఆభగవంతుడు కూడా నీనుండి వేరుచేయలేని దాన్ని తీసుకుని వెళ్ళు.'నేను'అనేది పరమాత్మను సూచించే విధంగా మారు.అప్పుడు చూడు అన్నీ నీకు సిద్ధిస్తాయి.

**భస్మాసురుడి కథ :** భస్మాసురుడు తపస్సు ,శివుడు ప్రత్యక్షం కావడం "ఎవరి తల మీద చెయ్యి పెడితే వారు బూడిదయి పోవాలి " అనే వరం కోరుకోవడం.శివుడు కాదనలేదు.అందుకే "మీకు ఏది మంచో,ఏది చెడో భగవంతుడు తెలుసుకోలేడు.మీకు దానిని ఇచ్చేస్తాడు.కాబట్టి భగవంతునికి మనస్సు లేదు అని గురువర్యులు అనేవారు. ఆవరాన్ని శివుడిపైనే ప్రయోగించాలను కున్నాడు భస్మాసురుడు.శివుడు పరుగెత్తాడు. భస్మాసురుడు వెంబడించాడు.శివుడు విష్ణువు నాశ్రయించగా,విష్ణువు మోహినీగా మారి,అతడిని సమ్మోహితునిగాజేసి,భస్మాసురుడిని స్నానంచేసి, సంధ్యావందనం చేసి పవిత్రుడుగా నావద్దకు రా అంది మోహిని.భస్మాసురుడు సంధ్యావందనం చేస్తూ తన తలమీద చేతిని పెట్టుకుని భస్మం అయ్యాడు.ఈకథలో నీతి దేవుళ్ళను పూజించి, ప్రార్థించి,మీకు కావలసిన దేనినైనా పొందవచ్చు గానీ,వాళ్ళు ఇచ్చేదానిపట్ల జాగ్రత్తగా ఉండాలి సుమా!ఆయనను కోరుకో, అంతేగానీ ఆయన దగ్గర ఉన్నది కాదు. భగవంతుడు మనలను ఈవరాలతో ప్రలోభ పెడుతూ ఉంటాడని ఒక్కొక్కసారి కొందరంటూ ఉంటారు.ప్రలోభానికి లోనయ్యింది,ఆకర్షించబడేది మనమే.ప్రలోభానికి గురవ్వడానికి కారణం బయట ఎక్కడో,ఏవస్తువులోనో లేదు.అది మనలోనే ఉంది. నాకు బయట ఉన్న ఒకే ఒక వస్తువుకు ఆకర్షించబడే సంస్కారాలు నాలో ఉంటే నేను దాని ఆకర్షణకు గురవుతాను.అది నన్ను ప్రలోభ పెట్టింది అంటాను.

## అందరికీ సకల శుభాలు : మంత్రి దంపతులు



**బనగానపల్లి పెన్ పవర్ ఆగస్టు 8 :** శ్రావణ శుక్రవారం పవిత్ర దినాన.. సకల శుభాలను, అష్టఐశ్వర్యాలను, సుఖసంతోషాలను ఆయురారోగ్యాలను ప్రసాదించే శ్రీ వరలక్ష్మీదేవి వ్రతంను పురస్కరించుకుని తమ స్వగృహంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీ సీ జనార్థన్ రెడ్డి – బీసీ ఇందిరమ్మ దంపతులు.

## 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయితీలకు వెంటనే ఇవ్వాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




**ప్రొద్దుటూరు పెన్ పవర్ ఆగస్టు 8 :** 2025 ఆగస్టు 8వ తేదీ శుక్రవారం ప్రొద్దుటూరు స్థానిక సిపిఎం కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,121 కోట్లు వెంటనే పంచాయితీలకు విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచుల వేతనాలు పెంచాలని, గ్రామల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ప్రసాదించిన మూడు దొంతరల అధికార వ్యవస్థలో దిగువనున్న స్థానిక సంస్థలకు నిధులు, విధులు బదలాయించడంలో ఇప్పటికీ లోపాలు తీవ్రంగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. అభివృద్ధిలో స్థానిక సంస్థలైన పంచాయితీలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, కాని కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వ కేంద్రీకృత విధానాల వలన పంచాయితీల్లో అభివృద్ధి పడకేసిందని, రాష్ట్రంలో సర్పంచులు పార్టీయేతర ప్రాతిపదికపై ఎన్నికై 4సంలు దాటుతోందని. ఎన్నో ఆశలతో గ్రామాల్లో అభివృద్ధి చేద్దామనే ఉత్సాహంతో ఎన్నికైన సర్పంచులు నిధుల్లేక, ప్రభుత్వ ప్రోత్సాహం లేక అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకన నడుస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎస్.సి, ఎస్టి, బిసి, మైనార్టీ, మహిళ వర్గాలకు చెందిన సర్పంచులు 50% పైగా ఉన్నారని, వారందరూ అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయిస్తే, వాటికి చెందిన బిల్లులు కూడా గత ప్రభుత్వం విడుదల చేయలేదని, ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ దారిలోనే నడుస్తోంది అని ఆరోపించారు. పంచాయితీలకు ఇవ్వవలసిన ఆర్థిక సంఘం నిధులు ఇవ్వలేదని, అలాగే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బకాయిల పేరుతో దారిమళ్ళించాలను కోవడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదట విడత నిధులు విడుదల చేసినా, గత 6 నెలలుగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 ఆర్థిక సంఘం రెండవ విడత నిధులు రూ.1,121 కోట్లు విడుదల చేయకపోవడంతో వారు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుండి 6 నెలల క్రితం విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయితీల ఖాతాలకు వెంటనే విడుదల చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర 5వ ఆర్థిక సంఘమును ఏర్పాటు చేసి రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు గత 4 సంవత్సరాలుగా రావలసిన నిధులు బదిలీ చేయాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల గౌరవవేతనమును రూ.3000 నుండి రూ.10,000 వరకు పెంచాలని, పంచాయితీ బిల్లులు ఎప్పటికప్పుడు విడుదలయ్యేలాగా పంచాయితీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు.




అనంతపురంలో భారీ వర్షం, రోడ్ అంతా జలమయం...

# కె గంగవరం లో ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు.





**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు8:** మండల కేంద్రమైన కే గంగవరం గ్రామంలో తాడాల రాంబాబు రైస్ మిల్ వద్ద కాకినాడ రోటరీ క్లబ్ అధ్యక్షులు తాడాల వీర వెంకట సత్యనారాయణ (ఊడిమూడి బుజ్జి) ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళల్లో గర్భసంచి, రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించేందుకు సుమారు ?15 వేల విలువ చేసే అత్యాధునిక వైద్య పరీక్షలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా షుగర్, బిపి, బిఎంఐ, మోనోగ్రఫీ, ఓరల్ టెస్ట్, ఎక్స్ రే, అవసరమైన క్లినికల్ టెస్టులు కూడా ఉచితంగా చేశారు. వైద్య సేవలందించిన వారిలో ట్రినిటీ హాస్పిటల్ వైద్యులు రిక్కీ గూటం, విజయ్ మోహన్, కాకినాడ ఏజె డెంటల్ హాస్పిటల్ వైద్యులు అంకిత, జో ప్రవీణ్, కాకినాడ ఫిజియోథెరపీ వైద్యులు విద్యాసాగర్, సిఎంసి కంటి వైద్యశాల (పిఠాపురం) వైద్యులు ఉన్నారు. సుమారు 256 మందికి అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేసినట్లు తాడాల బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రోటరీ క్లబ్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, సత్యం ఫౌండేషన్ వాసంశెట్టి సత్యంకు గంగవరం మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరాబత్తుల నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు చిర్రా రాజకుమార్, అల్లూరి దొరబాబు, మల్లిపూడి బుజ్జి, తాడాల లోవరాజు, కోటిపల్లి చంటి, చిల్లే నాగేశ్వరరావు, అచ్యుత్ గ్రామ యువత, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కె.గంగవరం లో భక్తిశ్రద్ధలతో

# వరలక్ష్మీ వ్రతాలు.





**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 8:** శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా కె.గంగవరం మండలంలో అన్ని గ్రామాల్లో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి దేవి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రసిద్ధ అమ్మవారి ఆలయాలు, నివాస గృహాల్లో లక్ష్మీదేవి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయాలు భగవన్నామ స్మరణలతో మారుమ్రోగగా, కుంకుమార్చనలు, పంచామృతాభిషేకాలు, పుష్పాలంకరణలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. సకల శుభాలు, ఐశ్వర్యం కలగాలని కోరుతూ మహిళలు రోజంతా ఉపవాసం ఉండి లక్ష్మీదేవిని ఆరాధించారు. కే గంగవరం మండలం కోటిపల్లి గంగవరం మెయిన్ రోడ్డు కోట వద్ద నూతనంగా నిర్మించిన శ్రీధన ధాన్య లక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమభిషేకాలను నిర్వహించారు.

## ఎంపీ సానా సతీష్ బాబు 17వ ప్రజాదర్బార్‌కు విశేష స్పందన





**సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు**

**కాకినాడ, ఆగస్టు 8 పెన్ పవర్:** ప్రజల అభ్యర్థనలు నేరుగా విని, వాటికి తక్షణ స్పందన ఇవ్వడమే లక్ష్యంగా కొనసాగుతున్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రజాదర్బార్ కార్యక్రమం కు ఈసారి విశేష స్పందన లభించింది. శుక్రవారం కాకినాడ కొప్పవరంలోని ఎంపీ కార్యాలయంలో 17వ ప్రజాదర్బార్ ఘనంగా నిర్వహించబడింది. పింఛన్లు, విద్య, ఉపాధి, వైద్యం%ూ% అన్నికీ పరిష్కార మార్గంఈ సందర్భంగా విభిన్న సమస్యలపై మొత్తం 17 అర్జీలు అందాయని, వాటిలో 12 అర్జీలు అప్పటికప్పుడే పరిష్కరించబడ్డాయని ఎంపీ కార్యాలయ ఇన్‌చార్జి మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. ప్రధానంగా పింఛన్లు, విద్య సహాయం, ఇళ్ల స్థలాల సమస్యలు, వైద్యం, ఉపాధి అవకాశాలపై వచ్చిన వినతులను ఎంపీ సానా సతీష్ బాబు సూచన మేరకు సంబంధిత శాఖల అధికారులతో సంప్రదించి తక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యకర్తల సమస్యలకూ ప్రత్యేక దృష్టి. ఇటీవల ఎంపీ సానా సతీష్ బాబు సూచించినట్టు, పార్టీ కార్యకర్తలకు ప్రత్యేకంగా ఒక రోజుని కేటాయించి వారి వ్యక్తిగత సమస్యలు, అభ్యర్థనలపై చర్చించి పరిష్కారాలు చూపించేందుకు కార్యాలయం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని లక్ష్మణమూర్తి వెల్లడించారు. సామాజిక స్పృహతో ముందుకు సాగుతున్న ఎంపీ కార్యాలయం. ఈ ప్రజాదర్బార్ ద్వారా ఎంపీ కార్యాలయం ప్రజలతో నేరుగా మమేకం అవుతూ, ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించడమే కాక, వాటిని అమలు చేయించడంలో దోహదపడు తోంది. ఇది ప్రజలలో విశ్వాసాన్ని పెంచే దిశగా ఉన్నదని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ న్యూటన్, చింతపల్లి అర్జున్, జున్నూరు బాబ్జి, ఏటుకూరి నాగమణి, నరహరిశెట్టి సూరిబాబు, బండి నరేంద్ర, వెన్నపు చక్రధర్, చీకట్ల వెంకటేష్ తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వాటి వేదికలకే పరిమితం కాకుండా, వాస్తవ పరిష్కారాలు పొందేలా చర్యలు తీసుకుంటున్న ఎంపీ సానా సతీష్ బాబు దృక్పథం –ప్రజల నుండి విశేష ప్రశంసలు పొందుతోంది.

# ఆపదలో ఉన్న మహిళకు అండగా






- **మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.15 వేలు ఆర్థిక సహాయం**

**కాజులూరు, ఆగస్టు 8 పెన్ పవర్:** మానవత్వానికి చిరునామాగా నిలుస్తూ ప్రజలకు సాయం చేయడంలో ఎప్పుడూ ముందుండే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరోసారి తన దయా గుణాన్ని చాటుకున్నారు. కుటుంబానికి ఆదారమైన భర్తను కోల్పోయి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఓ నిరుపేద మహిళకు రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఇటీవల గొల్లపాలెం గ్రామానికి చెందిన జనపల్లి భీమన్న ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు . కాలికి శస్త్ర చికిత్స చేయించు కొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి కూటమి నాయకులు తీసుకు రావడంతో మంత్రి సాయం అందించారు. అలాగే దేగలపేట గ్రామానికి చెందిన పోతురాజు గౌతమ్ అనే దివ్యంగుడు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇరువురు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక కూటమి పార్టీ నాయకులు మంత్రి సుభాష్ సృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి తక్షణసాయంగా చెరొక 10 వేలు చొప్పున ఇద్దరికీ 20 వేలు చెక్కు రూపంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్పారు. ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని అభిలసించారు. సమస్య తెలిసిన వెంటనే స్పందించిన మంత్రి సుభాష్ కు ఇరువురు కుటుంబాలు, కూటమి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం సాయిబాబా కాలనీకి చెందిన యనమదల సునీత భర్త ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో ఆమె ఇద్దరు చిన్నపిల్లలతో కలిసి గడవడం భారంగా మారింది. ఆర్థిక సమస్యలు తీవ్రంగా దాడి చేసిన సమయంలో, స్థానిక కూటమి నాయకులు ఆమె పరిస్థితిని మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లారు.

వెంటనే స్పందించిన మంత్రి – సహాయ చేకెను అందజేతసునీత పరిస్థితిపై క్షణాల్లో స్పందించిన మంత్రి, తక్షణమే రూ.15 వేలు చెక్కు రూపంలో అందజేసి ఆమెకు అండగా నిలిచారు. అతి తక్కువ సమయంలో స్పందించి, తక్షణ సహాయం అందించడం మంత్రిగారి మానవీయ ధోరణిని ప్రతిబింబిస్తోంది. కృతజ్ఞతలతో పరవశం. ఆర్థికంగా అండగా నిలిచిన మంత్రి సుభాష్ గారికి సునీత, ఆమె కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. "ఇలాంటి నాయకులు ఉంటేనే నిజమైన ప్రజాసేవ సాధ్యమవుతుంది" అంటూ పలువురు స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే చేతులు ఎల్లప్పుడూ మనుషుల రూపంలోనే ఉంటాయని, మంత్రి సుభాష్ మరోసారి నిరూపించారు.



## ద్రాక్షారామంలో మాణిక్యాంబ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ.

**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 8:** శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా ద్రాక్షారామం శ్రీ మాణిక్యమ్మ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో 12వ శక్తిపీఠమైన శ్రీ మాణిక్యాంబ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని పుష్పాలు, రత్నాభరణాలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం భక్తజనాలతో కిటకిటలాడగా, భగవన్నామస్మరణలు మారుమ్రోగాయి. ప్రత్యేక పూజలు, నైవేద్యాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు.

## ప్రేమ రక్షణ కు నిదర్శనం రక్షా బంధం.

- **ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు.**



**మండపేట. పెన్ పవర్. ఆగస్టు 8 :** ప్రేమ రక్షణ కు నిదర్శనంగా రక్షా బంధన్ నిలుస్తుందని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్, మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్సీ, స్టేట్ సబార్డినేట్ కమిటీ చైర్మన్ మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ తోట త్రిమూర్తులు రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షాబంధనం సోదరీసోదరుల మధ్య ప్రేమ, రక్షణ బాధ్యతలను సూచించే పవిత్రమైన పండుగగా అభివర్ణించారు. ఇది సమాజంలో ఐక్యతను, సామరస్యాన్ని పెంపొందిస్తుందని ఆయన అన్నారు. మండపేట నియోజకవర్గంలోని ప్రజలు ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. మహిళల సాధికారతకు అందరూ కృషి చేయాలని తోట త్రిమూర్తులు కోరారు. వైయస్సార్‌సీపీ ఎల్లప్పుడూ మహిళల శ్రేయస్సు, భద్రత పురోగతికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## జెఏసి ఆధ్వర్యంలో.

## మండపేట విలీనం పై సమావేశాలు.

- **ఈ నెల 10 న అంగర, రాయవరం ల్లో.**



**మండపేట. పెన్ పవర్. ఆగస్టు 8:** మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 10 ఆదివారం ప్రజలతో సమావేశాలను నిర్వహిస్తున్నట్లు మండపేట నియోజకవర్గ జాయింట్ ఏక్షన్ కమిటి చైర్మన్ కామన ప్రభాకరరావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండపేట నియోజకవర్గం ను తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం లో కలపాలన్న ఆలోచన తో నియోజకవర్గ అఖిలపక్షనేత లు మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆయా మండలం లోని అన్ని పార్టీల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మేధావులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ నెల 10 ఆదివారం ఉదయం 10.30 కు కపిలేశ్వరపురం మండల సమావేశం అంగర గ్రామంలోని సిద్దార్థ కాలేజ్ కి ఎదురు గా ఉన్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు రాయవరం మండల సమావేశం రాయవరం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం లో నిర్వహిస్తున్నామని తెలిపారు. వివరాలకు 8121397199 ను సంప్రదించాలని కోరారు.

## టిడిపి శ్రేణులు అధ్వర్యంలో.

## ఎమ్మెల్యే వేగుళ్ళ పుట్టిన రోజు వేడుకలు.

**మండపేట. పెన్ పవర్. ఆగస్టు 8 :** టిడిపి శ్రేణులు అధ్వర్యంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు మత్సా నాగబాబు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరి ఆధ్వర్యంలో ఆయన కేక్ కట్ చేసి ఎమ్మెల్యే వేగుళ్ళ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపేట నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేస్తున్న తమ నాయకుడు వేగుళ్ళ జోగేశ్వరరావు కు అయరారోగ్యాలు కలగాలని కోరారు. అనంతరం పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు ఆధ్వర్యంలో ధర్మగుండం చెరువు వద్ద ఉన్న మయూరి వృద్ధాశ్రమంలో వేగుళ్ళ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. తొలుత వృద్దులతో కలసి కేక్ కట్ చేసి వేగుళ్ళకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరికీ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వృద్దులకు రాంబాబు భోజనాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కన్వీనర్ కు పరామర్శ

- **కష్ట కాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా.**
- **వైసిపి రాష్ట్ర యువనేత చెట్టి వినయ్.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 08.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముంచంగిపుట్టు మండల సోషల్ మీడియా కన్వీనర్ పాంగి పులి రాజును వైసీపీ రాష్ట్ర యువనేత చెట్టి వినయ్ శుక్రవారం పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, వైద్య సదుపాయాలు పొంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కష్ట కాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భాగ్యవతి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంగడ రమేష్, పెదబయలు మండల జెడ్పిటిసి బొంజు బాబు, పెద్దగూడ సర్పంచ్ బాబురావు, ఎంపిటిసి గణపతి, వైసిపి నాయకులు కూడ మత్స్య లింగం, సురేష్, జయదేవ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అవగాహన పెంచేందుకు "సమీక్ష" సిరీస్.. పిరమిల్ ఫైనాన్స్ కొత్త ప్రయోగం..!




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ రుణ సంస్థల్లో ఒకటి పిరమిల్ ఫైనాన్స్. కంపెనీ మొత్తం వ్యాపారంలో తెలంగాణ వాటా దాదాపు 10 శాతం వరకు ఉంది. తెలంగాణలో మొత్తం రుణాల విలువ రూ.5వేల 200 కోట్ల వరకు వ్యాపారం చేస్తున్నట్లు వెల్లడించింది. కంపెనీ ప్రధానంగా కస్టమర్ల వ్యాపారాన్ని అర్థం చేసుకోవటం వారి కుటుంబ ఆదాయాన్ని కూడా పరిగణలోకి తీసుకుని రుణాల మంజూరుకు ముందుకెళుతుందని.. కేవలం సిబిల్ స్కోర్ మాత్రమే ప్రామాణికంగా తీసుకోబోమని వెల్లడించింది. బేసిక్ గా హోమ్ లోన్స్, ప్రాపర్టీపై లోన్స్, బిజినెస్ లోన్స్, అన్ సెక్యూర్డ్ బిజినెస్ లోన్స్ అందిస్తూ కస్టమర్లకు తమ ఆశయాలను నెరవేర్చుకోవటంలో సహాయం చేస్తున్నట్లు కంపెనీ చెప్పింది. సాధారణంగా రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల మధ్య రుణాలు పొందుతున్న కస్టమర్లు తమకు ఎక్కువగా ఉన్నట్లు కంపెనీ వెల్లడించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వ్యాపారం పెరుగుతున్నందున రానున్న కాలంలో రిటైల్ బ్రాంచ్ ల సంఖ్యను మరింతగా విస్తరించే ప్రణాళికలో ఉన్నామని.. అలాగే కస్టమర్లకు రుణం ఇచ్చే విషయంలో ఏఐ టూల్స్ కూడా వాడుతున్నట్లు వెల్లడించారు పిరమిల్ ఫైనాన్స్ ప్రతినిధులు. ఈ క్రమంలో కస్టమర్ల అవసరాలను అర్థం చేసుకునేందుకు వారి వ్యాపారం, ఆదాయం, ఖర్చులను అంచనా వేసేందుకు రుణం కోసం సంప్రదించినప్పుడు వారి వ్యాపార స్థలానికి వెళ్లి వివరాలు కనుక్కొని, కొంత సమయం వారికి కేటాయిస్తామని అదే తమ బిజినెస్ మోడల్ సక్సెస్ అని కంపెనీ చెబుతోంది. అందుకే నిరర్థక రుణాల సంఖ్య మొత్తం లోన్ పోర్ట్ ఫోలియోలో1 శాతం కంటే తక్కువగా ఉన్నట్లు వెల్లడించారు. తాజాగా కంపెనీ నిజ జీవితంలో ఒక వ్యక్తి ఆర్థిక సవాళ్లను ఎదుర్కొని ఎలా ముందుకు సాగి తన జీవిత లక్ష్యాలను చేరుకోవటానికి సంబంధించి 'సమీక్ష' పేరుతో ఒక డిజిటల్ సిరీస్ వీడియోను రూపొందించింది. ఇందులో ప్రముఖ నటుడు బ్రహ్మాజీ నటించారు. ప్రస్తుతం ఈ సిరీస్ యూట్యూబ్ తో పాటు జియో స్టార్, సన్ నెక్ట్స్ లో అందుబాటులో ఉంది. ఇది ప్రజల్లో అవగాహనను పెంచటంతో పాటు తెలంగాణ ప్రజలకు తమను మరింత చేరువచేస్తుందని భావిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కంపెనీకి 517 బ్రాంచ్ లు ఉండగా రానున్న కాలంలో వీటిని వెయ్యికి పెంచే లక్ష్యంతో ఉన్నట్లు వారు వెల్లడించారు. తమ కష్టమర్లలో 80 శాతం మంది మెట్రోలకు సమీపంలోని టైర్ 2,3 ప్రాంతాలకు చెందినవారేనని కంపెనీ చెబుతోంది.

## నాకు ఎందుకు ఇలా అనిపిస్తుంది..: బెంగళూరు లైఫ్ స్టయిల్ పై మహిళా టెక్కీ ఆవేదన..



**హైదరాబాద్ పెన్ పవర్:** బెంగళూరులో జాబ్ చేయడం వల్ల కలిగే ఒంటరితనం, భావోద్వేగం గురించి ఒక మహిళా సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజనీర్ విచారం వ్యక్తం చేశారు. భారతదేశ టెక్నాలజీ హబ్లో పనిచేసిన అనుభవాన్ని చెప్పుకుంటూ ఆఫీసులో ఇంకా పేయింగ్ గెస్ట్ హాస్టల్లో ఒంటరిగా అయిపోతున్నానని అన్నారు. బెంగళూరులో నేను దెయ్యంలా ఎందుకు భావిస్తున్నాను ? ఇది సాధారణమా? అనే పోస్ట్‌తో ఆమె తన బాధను వ్యక్తం చేశారు. ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి, ఫుల్ టైం ఉద్యోగంలో చేరిన కూడా ఆమెని ఒంటరితనం వేధిస్తోందని చెప్పారు. తన ఫ్రెండ్స్ అందరు దూరంగా ఉంటున్నారని, కానీ ఒక ఫ్రెండ్ తనతో రోజు ఉండే అతను కూడా వేరే చోటికి మారడంతో మరింత ఒంటరినయ్యానని ఆమె తెలిపారు.

ఆమె పనిచేస్తున్న టీం మొత్తం పురుషులతో ఉండటం వల్ల, ఆమెను చిన్నచిన్న విషయాల్లో కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఉంటున్న పేయింగ్ గెస్ట్ (%ూ+%) హాస్టల్లో రూమ్మేట్స్ కూడా ఆమెతో మాట్లాడకపోవడం వల్ల ఏడ్చినా, నవ్వినా పట్టించుకునేవారు లేరని వాపోయారు.

ఈ పోస్ట్ వైరల్ అవ్వడంతో చాలామంది సోషల్ మీడియా యూజర్లకు స్పందించారు. కొందరు ఆమె అనుభవాన్ని షేర్ చేసుకుంటూ ఈ వయస్సులో ఇలాంటివి సాధారణమని అనగా, మరికొందరు ఆమెకు కొత్త కమ్యూనిటీలలో చేరమని, ఏదైనా హాబీలు అలవాటు చేసుకోమని సలహా ఇచ్చారు. ఇంకొకరు బెంగళూరులో డబ్బు సంపాదించి వరల్డ్ టూర్ చేయండి. మిమ్మల్ని మీరు ఫిట్‌గా ఉంచుకోండి. మీరు ఎక్కడ ఉన్నా వర్క్ లైఫ్ ఒంటరిగానే ఉంటుంది అన్నారు. ఇదే విషయం పై మరో ఘటన కూడా బెంగళూరు వాతావరణంపై చర్చకు దారితీసింది. ఇద్దరు దంపతులు బెంగళూరు వదిలి వెళ్తున్నట్లు చెప్పారు. బెంగళూరులో కాలుష్యం కారణంగా ఆరోగ్యం క్షీణిస్తోందని, గతంలో స్వచ్ఛమైన గాలి ఉండేదని కానీ ఇప్పుడు అది కరువైందని అన్నారు. ఫిబ్రవరిలో గాలి నాణ్యత సూచిక (%ూు×%) 297కి చేరిందని, ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని కూడా ఆందోళన వ్యక్తం చేశారు.

## మాతో టచ్‌లో ఆరుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు: బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్?కు చెందిన ఆరుగురు మాజీ ఎమ్మెల్యేలు తమతో టచ్?లో ఉన్నట్టు బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు చెప్పారు. చాలా మంది నాయకులు బీజేపీ వైపు చూస్తున్నారని, ఈ నెల 10వ తేదీన గువ్వల బాలరాజు పార్టీలో చేరతారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసుకునే ప్రసక్తి లేదని కుండబద్దలు కొట్టారు. రానున్న రోజుల్లో చాలా మార్పులు ఉంటాయని, చాలా మంది పార్టీలో చేరతారని అన్నారు. చాలా మంది నాయకులు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. అందరు నాయకులనూ కలుపుకొని ముందుకు వెళ్తామని చెప్పారు. రేవంత్?కు బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే చిత్తశుద్ధి లేదన్నారు. రాహుల్ గాంధీ ప్రైమ్ మినిస్టర్ అయ్యేది లేదని, బీసీలకు ఇచ్చేది లేదని అన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ స్థానాల్లో విజయం సాధిస్తుందని చెప్పారు.

# రష్యా నుంచి ఆయిల్ దిగుమతి ఆపేస్తే ఇండియాకు లక్ష కోట్ల భారం: SBI రిపోర్ట్




**హైదరాబాద్ పెన్ పవర్:** రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపేయాలని ఇండియాపై యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ ఒత్తిడి తెస్తున్నారు. రష్యా నుంచి దిగుమతులను ఆపకుంటే డబల్ టారిఫ్ లు తప్పవని.. అదనంగా 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇండియా ఇంపోర్ట్స్ ఆపకుంటే ఆగస్టు 27 నుంచి టారిఫ్ లు అమలవుతాయని హెచ్చరించారు. ఈ తరుణంలో ఒకవేళ రష్యా నుంచి ఆయిల్ దిగుమతులను నిలిపివేస్తే ఇండియాకు ఎంత నష్టం వాటిల్లనుందో %ూదీ×% రిపోర్ట్ విడుదల చేసింది.

రష్యా నుంచి దిగుమతి ఆపి ఆమెరికా తదితర దేశాలతో ఆయిల్ కొనుగోలు చేస్తే భారత్ దాదాపు రూ. 80 వేల కోట్లు (9 బిలియన్ డాలర్లు) ఆర్థిక భారం పడనుందని రిపోర్టులో పేర్కొంది. 2026 ఆర్థిక సంవత్సరంలోనే ఇంతటి నష్టం వాటిల్లనుందని వెల్లడించింది. అదే విధంగా 2027 ఆర్థిక సంవత్సరం నాటికి లక్షా నాలుగు వేల కోట్ల (12 బిలియన్ డాలర్లు) భారం పడనుందని పేర్కొంది. రష్యా నుంచి భారత్ భారీ డిస్కౌంట్ లో క్రూడ్ ఆయిల్ కొనుగోలు చేస్తోంది. అయితే రష్యా నుంచి కొనటం ఆపేసి తమతో కొనాలని ట్రంప్ ఒత్తిడి తెస్తున్నాడు. అందుకోసం టారిఫ్ లను ఉపయోగించుకుంటున్నాడు. అంత డిస్కౌంట్ ను కాదని యూఎస్ తో ఆయిల్ కొంటే ఇండియాకు భారీ నష్టం తప్పదు.

రష్యా నుంచి భారత్ 2022 నుంచి క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటోంది. ఉక్రెయిన్ తో యుద్ధం కారణంగా రష్యాపై వెస్ట్రన్ కంట్రీస్ సాంక్షన్స్ విధించాయి. అంటే యూరోప్, యూఎస్ తదితర దేశాలు రష్యా ఆయిల్ కొనుగోలుపై నిషేధం విధించాయి. దీంతో తక్కువ ధరకే ఆయిల్ అమ్ముతామని ఇండియకు ఆఫర్ చేసింది రష్యా. అప్పటి నుంచి భారత్ క్రూడ్ ఆయిల్ ను రష్యానుంచే ఇంపోర్ట్ చేసుకుంటూ వస్తోంది. 2020 లో రష్యా నుంచి కొంటున్న ఆయిల్ 1.7 శాతం ఉండగా.. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి 35.1 శాతానికి పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా 2025 లో ఇండియా దిగుమతి చేసుకునే 245 మిలియన్ మెట్రిక్ ఆయిల్ లో.. రష్యా నుంచే 88 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉండటం గమనార్హం.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆయిల్ ప్రొడక్షన్ లో రష్యా 10 శాతం ఉత్పత్తి చేస్తుంది. ఒకవేళ అన్ని దేశాలు రష్యా నుంచి కొనుగోలును ఆపేస్తే.. ధరలు 10 శాతం మేరకు పెరగనున్నట్లు ఎస్బీఐ రిపోర్ట్ అంచనా వేసింది. ఇది ఇండియాకే కాదు.. ప్రపంచంలోని అన్ని దేశాలపై ప్రభావం చూపిస్తుందని పేర్కొంది. అయితే ఇండియా కేవలం రష్యాపైనే ఆధారపడకుండా.. ఇరాక్, సౌదీ అరేబియా, యూఏయీ తదితర మరో 40 దేశాల నుంచి ఆయిల్ ను ఇంపోర్ట్ చేసుకుంటుంది.

# చుడిదార్‌లో ఉన్నానని ఆపేశారు.. రెస్టారెంట్ ముందు దంపతుల వీడియో.. సీఎం ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** మనలో చాలా మంది వీకెండ్ లేదా పండగ రోజుల్లో ఫ్యామిలీతో కలిసి రెస్టారెంట్‌కి వెళ్తుంటారు. అయితే మీరు మీ ఫ్యామిలీతో లేదా ఫ్రెండ్స్ తో కలిసి సంప్రదాయ దుస్తులలో రెస్టారెంట్‌కి వెళ్తే అక్కడ తినడానికి కూడా డ్రెస్ కోడ్ ఉండాలి అని రూల్ పెడితే మీకు ఎం అనిపిస్తుంది. ఇది రెస్టారెంటా లేక ఆఫీసా అని అనుకుంటారు కదా.. కానీ రెస్టారెంట్‌లో కూడా తినడానికి డ్రెస్ కోడ్ పెట్టడం అనేది అసలు అర్థం లేనిది. ఢిల్లీలో ఉంటున్న ఓ జంట రెస్టారెంట్‌లో తినడానికి వెళ్తే ఇలాగే జరిగింది, కేవలం భారతీయ దుస్తులు వేసుకున్నందుకు వారిని లోపలికి రానివ్వలేదు. వివరాలు చుస్తే ఈ సంఘటన ఢిల్లీలోని పితంపురలోని తుబాటా రెస్టారెంట్‌లో జరిగింది. ఒక జంట అక్కడికి డిన్నర్ చేసేందుకు వెళ్లగా, వాళ్ళు సాంప్రదాయ దుస్తులు ధరించారని లోపలి వెళ్లనివ్వలేదు. ఓ మహిళ కుర్తీ, పైజామా, దుపట్టా ధరించగా ఆమె భర్త సాధారణ టీ-షర్ట్ %ు% జీన్స్ ధరించాడు. కానీ బయట ఉన్న రిసెప్షనిస్ట్ వారిని లోపలికి వెళ్లనివ్వలేదు.ఆ జంట రెస్టారెంట్ బయట నిలబడి నిరసన తెలిపారు. భారతదేశంలో ఉండే ప్రజలు భారతీయ దుస్తులు ధరించి రెస్టారెంట్లలో తినకుండా నిషేధించారని, ఇలాంటి రూల్ భారతీయ సంస్కృతికి విరుద్ధమని ఆగ్రహించారు. ఆ తర్వాత రెస్టారెంట్ మేనేజర్ బయటకు వచ్చి రిసెప్షనిస్ట్ ప్రవర్తనకు క్షమాపణలు చెప్పారు. రెస్టారెంట్ బయట వీడియో: ఈ సంఘటన తర్వాత రెస్టారెంట్‌పై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ వీడియోను ఏrose_k01 అనే యూజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా వైరల్ అయ్యింది. ఈ వీడియోను ఇప్పటివరకు 4 లక్షలకు పైగా చూసారు. అయితే ఈ రెస్టారెంట్ పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మన సంస్కృతికి విరుద్ధమైన ఇలాంటి రెస్టారెంట్లను మూసేయాలి అంటూ ఒకరు, సాంప్రదాయ బట్టలు ధరించి తినడానికి వస్తే అది వాళ్ళ ఇష్టం అని మరొకరు ఇలా కొంతమంది రెస్టారెంట్ పై విమర్శలు కురిపించారు.

ఈ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా ఈ విషయంపై స్పందించి దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. తరువాత రెస్టారెంట్ క్షమాపణలు చెప్తూ, ఇక ముందు బట్టల పై ఎటువంటి రూల్స్ ఉండవని తెలిపింది.

# TCS మరీ ఇంత దారుణమా.. హెచ్‌ఆర్ చేసిన పనికి టెక్కీ షాక్.. ఏడుపు కూడా..




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టీసీఎస్ ఇటీవల తన లేఆఫ్స్ ప్లాన్ గురించి ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో 12వేల మందిని తగ్గించాలని ప్లాన్ చేసింది టీసీఎస్. అయితే ఇందులో భాగంగా కొత్తగా కంపెనీలో చేరిన ఫ్రెషర్స్ జాబ్స్ కూడా ప్రమాదంలో ఉన్నట్లు వెల్లడైంది. దీనికి సంబంధించిన ఒక షాకింగ్ విషయాన్ని రెడిట్ పోస్టులో తనకు జరిగిన అనుభవాన్ని పంచుకోవటం పెద్ద సంచలనంగా మారింది. టీసీఎస్ ఫ్రెషర్ ఉద్యోగులను ఫైర్ చేస్తోందా అంటూ సదరు టెక్కీ ఆరోపించాడు. సదరు ఫ్రెషర్ కంపెనీ తనను ఇంటికి పంపించిన ప్రక్రియ గురించి చెప్పటంతో అందరూ షాక్ అవుతున్నారు. ముందుగా తనను హెచ్‌ఆర్ తన క్యాబిన్ కి రమ్మని పిరిచారని.. రాగానే వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ చేయమని చెప్పారని అతడు వెల్లడించాడు. వెంటనే తనను రాజీనామా చేస్తావా లేక తొలగించమంటావా అని రెండు ఆప్షన్స్ ఇచ్చి వెంటనే తేల్చుకోమని చెప్పినట్లు పోస్టులో వెల్లడించాడు. తాము తొలగిస్తే నెటగివ్ రిలీవ్ లెటర్ ఇస్తామని హెచ్చరించినట్లు చెప్పాడు. పైగా ఎలాంటి కంపెన్సేష్ కూడా రాదని హెచ్చరించినట్లు చెప్పాడు.

వ్యక్తిగత కారణాలతో కంపెనీని విడిచి వెళ్లిపోతున్నట్లు పేర్కొంటూ రాజీనామా చేస్తే మూడు నెలల జీతం ఇస్తామని హెచ్‌ఆర్ బెదిరించిన విషయాన్ని రెడిట్ యూజర్ చెప్పాడు. తాను ఒక యాక్టివ్ ప్రాజెక్టులో పనిచేస్తున్నప్పటికీ హఠాత్తుగా ఉద్యోగం కోల్పోవాల్సి వచ్చిందని బాధపడ్డాడు. అలాగే హెచ్‌ఆర్ తో మాట్లాడుతున్నప్పుడు అయోమయంలో ఉన్నానని, బాధ కలిగిందని చెప్పిన టెక్కీ.. క్యాబిన్ నుంచి బయటకు వెళ్లేటప్పుడు కనీసం కళ్లలో నీళ్లు కూడా కనిపించకుండా చేశారన్నారు. నిర్ణయం తీసుకోవటానికి ముందు తండ్రికి కాల్ చేస్తానంటే హెట్‌ఆర్ అందుకు అంగీకరించలేదని కేవలం 15 నిమిషాల్లో తనతో రాజీనామా చేయించారని వెల్లడించాడు.

హెచ్‌ఆర్ తనపై రాజీనామాకు తీవ్రంగా ఒత్తిడి చేయటంతో చేసేదేమీ లేక సేఫ్ ఆప్షన్ అయిన రాజీనామాను ఎంచుకోవాల్సి వచ్చిందని టెక్కీ చెప్పటంతో టీసీఎస్ అనైతిక విధానాలను ఫాలో అవుతోందని చాలా మంది సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారికంగా తొలగింపుల సంఖ్యలను తక్కువగా చూపించేందుకే కంపెనీ ఇలాంటి విధానాలను ఎంచుకుంటోందని మరికొందరు అంటుండగా.. రతన్ టాటా మరణం తర్వాత టాటా యాజమాన్య వైఖరిలో అనేక మార్పులు కనిపిస్తున్నాయనే కామెంట్స్ కూడా చాలా మంది నుంచి వినిపిస్తున్నాయి. మొత్తానికి రెడిట్ యూజర్ తన అనుభవాన్ని పంచుకోవటంతో చాలా మంది డైలమాలో ఉన్నారు. తమను ఎప్పుడు హెచ్‌ఆర్ క్యాబిన్ కి పిలుస్తుందో అనే భయాలతో ఇప్పటికే చాలా మంది ఇతర కంపెనీల్లో ఆఫర్ల కోసం సెర్చ్ చేసుకోవటం స్టార్ట్ చేసేశారు.

# తిరుపతి రైల్వే స్టేషన్ బయట.. భక్తుడిపై ఆటో డ్రైవర్ల దాడి.. వీడియో వైరల్



తిరుమల: తిరుపతి రైల్వే స్టేషన్?లో భక్తుడిపై ఆటో డ్రైవర్లు దాడికి దిగిన ఘటన భక్తుల్లో భయాందోళనలకు కారణమైంది. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకన్నను దర్శించుకోవడానికి వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి భక్తులు తిరుమలకు వెళుతుంటారు. అలాంటి భక్తులపై శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్టుకు వెళ్లే ఫ్రీ బస్ స్టాప్ వద్ద ఆటోడ్రైవర్లు దాడికి దిగారు. దాడికి సంబంధించిన వీడియోని కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆటో డ్రైవర్ చెప్పిన రేటుకు భక్తుడు నిరాకరించడంతో అతడిపై తీవ్రంగా దాడి చేసి ఆటో డ్రైవర్లు గాయపరిచారు. తిరుపతి రైల్వే స్టేషన్ దగ్గర ఆటోవాలాల దందా రోజురోజుకు పెరిగిపోతుండటం గమనార్హం.

తిరుపతి బస్టాండ్, రైల్వే స్టేషన్?ల దగ్గర నుంచి శ్రీవారి మెట్టు వరకు తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసింది. అయితే సమాచార లోపం కారణంగా భక్తుల్లో గందరగోళం నెలకొంది. ఉచిత బస్సుల టైమింగ్ భక్తులకు తెలియకపోవడంతో శ్రీవారి మెట్టు వరకు భక్తులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా ఆటోవాలాలు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు.

22 కిలోమీటర్ల దూరానికి వందలకు వందలు డిమాండ్ చేస్తుండడంతో మరో మార్గం లేక ఆటోవాలాలతో బేరాలు ఆడాల్సి వస్తోంది. వాళ్లు చెప్పిన రేటుకు ఓకే అంటేనే భక్తులను శ్రీవారి మెట్టు వరకు చేరుస్తున్నారు. లేదంటే.. ఇలా భక్తులను దూషిస్తూ.. ఇలా దాడులకు పాల్పడుతూ ఆటో డ్రైవర్లు ప్రవర్తిస్తున్న తీరుపై భక్తులు మండిపడుతున్నారు.

# తప్పించారా.. తప్పుకున్నాడా: చెన్నైకు అశ్విన్ చెక్.. ఆక్షన్‌లోకి వెటరన్ స్పిన్నర్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఊహించని నిర్ణయం తీసుకొని షాక్ ఇచ్చాడు. ఐపీఎల్ 2026 లో ఈ వెటరన్ స్పిన్నర్ చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) నుంచి విడిపోయే అవకాశం ఉన్నట్టు సమాచారం. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. 38 ఏళ్ల అశ్విన్.. జట్టు నుంచి విడిపోవాలనే తన నిర్ణయాన్ని చెన్నై సూపర్ కింగ్స్ కు తెలిజేశాడట. జట్టు నుంచి విడిపోవడానికి గల ఖచ్చితమైన కారణం మాత్రం తెలియాల్సి ఉంది. అశ్విన్ నిర్ణయంతో సూపర్ కింగ్స్ సంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. 9 ఏళ్ళ తర్వాత లోకల్ జట్టుకు వచ్చిన అశ్విన్.. ఒక్క సీజన్ తోనే జట్టు నుంచి తప్పుకోవాలనే నిర్ణయం కాస్త షాకింగ్ గా మారుతుంది. 38 ఏళ్ల అశ్విన్ పదేళ్ల విరామం తర్వాత 2025లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరాడు. ఎన్నో అంచనాలతో మెగా ఆక్షన్ లోకి అడుగుపెట్టిన అశ్విన్ ను చెన్నై రూ. 9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. లోకల్ ప్లేయర్ కావడంతో ఈ వెటరన్ స్పిన్నర్ పై సీఎస్కె యాజమాన్యం ఎన్నో అంచనాలు పెట్టుకుంది. అయితే ఐపీఎల్ 2025లో అశ్విన్ ఘోరంగా విఫలమయ్యాడు. తొమ్మిది మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడి 9.13 ఎకానమీ రేటుతో ఏడు వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. బ్యాటింగ్‌లోనూ రాణించింది లేదు. దీంతో అశ్విన్ తనకు తానుగా చెన్నై జట్టుతో విడిపోయినట్టుగా తెలుస్తోంది.

అశ్విన్ ఐపీఎల్ ప్రయాణం చెన్నై సూపర్ కింగ్స్‌తో ప్రారంభమైంది. 2009 నుండి 2015 వరకు ఆరు సీజన్లు సీఎస్కె జట్టు తరపున ఆడాడు. 2016 నుంచి 2024 మధ్య ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించాడు. 2025లో చెన్నై జట్టులోకి వచ్చాడు. అశ్విన్ ఐపీఎల్ కెరీర్ విషయానికి వస్తే 220 మ్యాచ్‌ల్లో 7.29 ఎకానమీ రేటుతో 187 వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్ లోనూ సత్తా చాటి 118 స్ట్రైక్ రేట్‌తో 833 పరుగులు చేశాడు. 2025 ఐపీఎల్ సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ కు సాధించడంలో విఫలమైంది.

# పసికూన ఆటగాడు ప్రపంచ రికార్డ్.. 17 ఏళ్లకే ఇంటర్నేషనల్ కెప్టెన్సీ బాధ్యతలు




**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ లో 17 ఏళ్లకే అరంగేట్రం చేస్తే చాలా గ్రేట్ అంటుంటారు. ఎంతో టాలెంట్ ఉంటే తప్పితే టీనేజ్ లో ఉన్నప్పుడే దేశానికి ప్రాతినిధ్యం అసాధ్యం. అలాంటింది క్రొయేషియా ఆల్ రౌండర్ జాక్ వుకుసిక్ 17 ఏళ్లకే తమ జట్టు కెప్టెన్ గ ఎంపికయ్యాడు. ఇంకా మీసాలు కూడా రాని వయసులో క్రొయేషియా ఆల్ రౌండర్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించి ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యానికి గురి చేశాడు. అంతేకాదు జాక్ వుకుసిక్ అంతర్జాతీయ క్రికెట్ లో అతి తక్కువ వయసులో కెప్టెన్సీ చేసిన ప్లేయర్ గా చరిత్ర సృష్టించి వరల్డ్ రికార్డ్ నెలకొల్పాడు. ఈ క్రొయేషియా ఆల్ రౌండర్ 17 సంవత్సరాల 311 రోజుల వయసులో క్రికెట్ చరిత్రలో అంతర్జాతీయ జట్టుకు నాయకత్వం వహించడం విశేషం. నోమన్ అమ్జాద్ (18 సంవత్సరాల 24 రోజులు) రికార్డును వుకుసిక్ బద్దలు కొట్టాడు. జూలై 2022లో చెక్ రిపబ్లిక్‌తో జరిగిన టీ20 మ్యాచ్ లో నోమన్ అమ్జాద్ ఫ్రాన్స్‌కు కెప్టెన్‌గా చేశాడు. సైప్రస్‌తో స్వదేశంలో జరుగుతున్న టీ20 ద్వైపాక్షిక సిరీస్‌లో ఆల్‌రౌండర్ జాక్ వుకుసిక్ గురువారం (ఆగస్టు 7) తన జట్టు క్రొయేషియాకు కెప్టెన్సీ చేసి ఈ ఘనతను అందుకున్నాడు. టెస్ట్ ఆడే దేశాలలో ఆఫ్ఘనిస్తాన్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ పేరిట ఈ రికార్డ్ ఉంది.

2018 లో రషీద్ స్కాట్లాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు 19 సంవత్సరాల 165 రోజుల వయసులో కెప్టెన్సీ చేసి అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. ఇదిలా ఉంటే.. కెప్టెన్సీ చేపట్టిన తొలి రెండు మ్యాచ్ ల్లోనే వుకుసిక్ కు చేదు అనుభవం మిగిలింది. జాగ్రెబ్‌లోని మ్లాడోస్ట్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో సైప్రస్ 20 ఓవర్లలో 213 పరుగుల భారీ స్కోరు చేసింది. క్రొయేషియా 155 పరుగులకే పరిమితమైంది. దీంతో 58 పరుగుల తేడాతో విజయం క్రొయేషియా మ్యాచ్ ఓడిపోయింది. రెండో మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన క్రొయేషియా 132 పరుగులకు ఆలౌటైంది. ఈ టార్గెట్ ను సైప్రస్ 15.5 ఓవర్లలోనే ఛేజ్ చేసి ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

# ఇంగ్లాండ్ జట్టును తీసి పడేసిన ఆసీస్ దిగ్గజం.. యాషెస్ జోస్యం చెప్పిన మెగ్రాత్



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ కంటే ఇంగ్లండ్, ఆస్ట్రేలియా యాషెస్ కు ఎక్కువ క్రేజ్ ఉందని భావిస్తారు. 1882లో తొలిసారి యాషెస్ సిరీస్ జరిగింది. ప్రతి రెండేళ్లకోసారి ఈ ప్రతిష్టాత్మక సిరీస్ వచ్చినప్పుడల్లా క్రికెట్ ప్రపంచంలో చర్చ జరుగుతూనే ఉంటుంది. నవంబర్ 21 నుంచి ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ స్టార్ట్ అవుతుంది. సొంతగడ్డపై జరగబోయే ఈ టెస్ట్ సిరీస్ ను ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఆస్ట్రేలియా ఉంది. మరోవైపు 2015 నుంచి యాషెస్ గెలవని ఇంగ్లాండ్ ఎలాగైనా ఆసీస్ కు షాక్ ఇవ్వాలని చూస్తోంది. మూడు నెలలకు పైగా సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే ఈ మెగా సిరీస్ పై బజ్ స్టార్ట్ అయింది. యాషెస్ 2025 సిరీస్ పై ఆస్ట్రేలియా దిగ్గజ ఫాస్ట్ బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్ తన ట్రేడ్‌మార్క్ జోస్యం చెప్పి ఇంగ్లాండ్ కు అంత సీన్ లేదని చెప్పకనే చెప్పాడు. యాషెస్ లో ఆస్ట్రేలియా 5-0తో ఇంగ్లాండ్ ను క్లీన్ స్వీప్ చేస్తుందని ఈ దిగ్గజ పేసర్ అన్నాడు. బిబిసి రేడియోలో మెగ్రాత్ మాట్లాడుతూ.. ఆస్ట్రేలియా జట్టును ఇంగ్లాండ్ ఓడించడం చాలా కష్టం అని చెప్పుకొచ్చాడు. "స్వదేశంలో పాట్ కమ్మిన్స్ , మిచెల్ స్టార్క్, జోష్ హాజిల్‌వుడ్, స్పిన్నర్ నాథన్ లియాన్ లాంటి ఆసీస్ బౌలింగ్ ను ఎదుర్కోవడం ఇంగ్లాండ్ కు అసాధ్యం. ఆస్ట్రేలియా గడ్డపై ఇంగ్లాండ్ కు ట్రాక్ రికార్డ్ చూసుకుంటే ఈ సిరీస్ ఇంగ్లాండ్ గెలవడం కష్టమే. ఆస్ట్రేలియా 5-0 తేడాతో ఇంగ్లాండ్ పై విజయం సాధిస్తుంది". అని మెగ్రాత్ అన్నాడు.

చివరిసారిగా ఇంగ్లాండ్ లో జరిగిన యాషెస్ 2-2 తో సమమైంది. తొలి రెండు టెస్టులు ఆస్ట్రేలియా గెలిస్తే చివరి మూడు టెస్టుల్లో ఇంగ్లాండ్ రెండు టెస్టులు గెలిచింది. ఒక మ్యాచ్ డ్రా గా ముగిసింది. అంతకముందు 2021-22 యాషెస్ లో ఆస్ట్రేలియా 4-0తో గెలిచింది. ఆస్ట్రేలియా చివరి 15 స్వదేశీ టెస్టుల్లో రెండింటిలో మాత్రమే ఓడిపోయింది. ఓవరాల్ గా ఇప్పటి వరకూ చరిత్రలో మొత్తం 330 యాషెస్ టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఆస్ట్రేలియా 136 టెస్టులు, ఇంగ్లండ్ 108 టెస్టులు గెలవగా.. 91 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఇటీవలే ఇండియాతో ఇంగ్లాండ్ 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-2 తో సమం చేసుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా వెస్టిండీస్ పై 3-0 తేడాతో గెలిచింది.

## మాధురీ జైన్ జగన్ గందరగోళం లో ప్రశాంతత నెలకొంది



# జాన్వీ కపూర్.. అందంలో మరో మాయ



బాలీవుడ్‌లో తనదైన స్టైల్‌తో ఎదుగుతూ వస్తోన్న జాన్వీ కపూర్ తాజాగా రెడ్ బ్రైడల్ లుక్‌లో మెరిసింది. ప్రముఖ డిజైనర్ మసాబా రూపొందించిన ఈ లెహంగాలో జాన్వీ ఫోటోషూట్‌లో పాల్గొంది. ఎర్ర రంగు, గోల్డ్ ఎంబ్రాయిడరీతో కూడిన బ్రైడల్ లెహంగా, దీపం వంటి నెక్‌లైన్ కలిగిన బ్లౌజ్, పెద్ద స్కర్ట్ వోరు లుక్స్‌ను మరింత ప్రత్యేకంగా చూపించాయి. కవర్ చేసిన దుపట్టా, వేల్‌తో కవర్ చేసిన హెడ్‌పీస్ ఆమెను సంప్రదాయ రాజకుమారిలా మార్చేశాయి. ఒక్కో ఫోటోలో ఒక్కో యాంగిల్ లో కవర్ చేసిన పోజులు ఫ్యాషన్ ప్రేమికులను ఆకట్టుకున్నాయి. జాన్వీ ఫోటోల్లో కనిపించే పర్సనాలిటీ, ఎక్స్‌ప్రెషన్స్‌లో ఒక కొత్తదనం ఉంది. ఆమె బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచీ, తన స్టైల్, ఫ్యాషన్ ఎంపికల్లో ట్రెండ్ సెట్ చేస్తూ వస్తోంది. తాజాగా వచ్చిన ఈ బ్రైడల్ లుక్ మాత్రం మరింత ఫ్రెష్‌గా, రాయల్‌గా కనిపించింది. మెరిసే దుపట్టా, గ్లోని మేకప్, సింపుల్ జ్యూవెలరీతో, సంప్రదాయాన్ని ఆధునికతతో మేళవిస్తూ తన అందాన్ని హైలైట్ చేసింది. ఇక కెరీర్ విషయానికి వస్తే, జాన్వీ 2018లో 'ధడక్' చిత్రంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తర్వాత కొన్ని బాలీవుడ్ సినిమాల్లో నటించి, తన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. గతంలో కొన్ని హిట్స్, కొన్ని ఫ్లాప్స్ ఎదురైనా, తన శైలిని మాత్రం ఎప్పుడూ మార్చుకోలేదు. ఫ్యాషన్‌లోనూ, సినిమాల్లోనూ ప్రయోగాలు చేయడంలో ముందుంటుంది.

ప్రస్తుతం జాన్వీ టాలీవుడ్‌లో కూడా బిజీ అవుతోంది. రామ్‌చరణ్‌తో కలిసి 'పెద్ది' చిత్రంలో నటిస్తోంది. అలాగే సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'పరమ్ సుందరి' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ ప్రాజెక్ట్స్‌తో పాటు మరికొన్ని బాలీవుడ్ సినిమాలు కూడా జాన్వీ చేతిలో ఉన్నాయి. ఇక ఈ ఫోటోషూట్ ద్వారా జాన్వీ మరోసారి తన మల్టీ డైమెన్షనల్ స్టైల్, గ్లామర్‌తో అభిమానుల మనసు దోచుకుంది.

## ప్రగ్యా జైస్వాల్ ఇష్టమైన రంగులో రాత్రి



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com